

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 77 | ది.21-5-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## 22వ తేదీ ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

- 23వ తేదీ కేంద్ర మంత్రులతో సిఎం సమావేశాలు
- 24వ తేదీ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ లో పాల్గొననున్న చంద్రబాబు

**అమరావతి,మే 20 (వార్తాప్రభ) :** ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22వ తేదీ ఢిల్లీ వెళుతున్నారు. 23వ తేదీ పలువురు కేంద్ర మంత్రులను సిఎం కలవనున్నారు. అదే విధంగా రాష్ట్రానికి పెట్టుబడులకు సంబంధించి పలువురు పారిశ్రామిక వేత్తలతో కూడా సిఎం భేటీ అవ్వనున్నారు. 24వ తేదీ ఉదయం 9.30 గంటలకు భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సిఎం పాల్గొంటారు. అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణమై అమరావతి చేరుకుంటారు.

# ఏపీలో విద్యాసంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది!

- ఈనాటి షైనింగ్ స్టార్లే ఎపి విద్యావ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లు
- ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం
- వచ్చే ఏడాదినుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ విద్యార్థులతో యాడ్స్
- కష్టపడి పనిచేయడంలో చంద్రబాబుగారిని స్ఫూర్తిగా తీసుకోవాలి
- షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందన




**అమరావతి,మే 20 (వార్తాప్రభ) :** ఈరోజు మేము చేపట్టిన సంస్కరణల కారణంగా ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో మ్యాజిక్ జరుగుతోంది, దీనిపై దేశవ్యాప్తంగా చర్చసాగుతోంది, రాబోయే రోజుల్లో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ కోసం పట్టుదలతో ముందుకు సాగుతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసం జరిగిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ కనబర్చిన 47మంది విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయస్థాయి స్ఫూర్తి ప్రదాతలు రచించిన 9 పుస్తకాలు (బిల్ గేట్స్ (సోర్స్ కోడ్), రతన్ టాటా ఎ లైఫ్ (థామస్ మాథ్యూస్), ఎపిజె అబ్దుల్ కలాం (వింగ్స్ ఫైర్), ఇంద్రానూయి (మై లైఫ్ ఇన్ ఫుల్), శరణి పొంగూరు (మైండ్ సెట్ షిఫ్ట్), జాన్ క్లియర్ (అటమిక్ హ్యాబిట్స్), యండమూరి వీరేంద్రనాథ్ (విజయానికి 5మెట్లు), గుంటూరు శేషేంద్రశర్మ (ఆధునిక మహాభారతం), చాగంటి కోటేశ్వరరావు (వినదగునెవ్వరు చెప్పిన) గిఫ్ట్ హ్యాంపర్, శాలువా, మెడల్ ను మంత్రి లోకేష్ బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది, ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులు తలెత్తుకు తిరిగేలా చేశారు. ఎన్నికష్టాలు ఎదురైనా లక్ష్యసాధన కోసం జీవితంలో కసి, పట్టుదలతో ముందుకు సాగాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును చూసి విద్యార్థులు నేర్చుకోవాలి. ప్రజలకు సేవచేయాలన్న తపనతో ఆయన అహర్నిశలు కష్టపడుతుంటారు.

**సవాళ్లు ఎదురైనా సంస్కరణలు ముందుకే!..** అనేక సవాళ్లు ఉన్నప్పటికీ విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నాం. ప్రభుత్వ విద్యావ్యవస్థలో మార్పు తేవాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నాం. నేడు మీరు సాధించిన విజయాల వల్ల సమాజంలో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు. వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు స్కూళ్ల మాదిరి ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తమ ఫలితాలపై పత్రికల్లో ప్రకటనలు ఇస్తాం. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుస్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. కష్టతరమైన విద్యాశాఖను కావాలని చంద్రబాబు గారిని అడిగి తీసుకున్నా. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలను ఎంచుకుని ముందుకుసాగాలి. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని భావించినపుడు 1984 తర్వాత తెలుగుదేశం పార్టీ గెలవని మంగళగిరిని ఎంపికచేసుకున్నా. 2019లో తొలి ప్రయత్నంలో ఓడిపోయాను. ఆ తర్వాత 2వరోజు నుంచి అయిదేళ్లపాటు కష్టపడి పనిచేసి గత ఏడాది జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో టాప్ %-% 3 మెజారిటీతో విజయం సాధించా. కష్టానికిప్రత్యామ్నాయం లేదన్ని విషయం విద్యార్థులంతా గమనించాలి.

**ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు అండగా నిలుస్తాం..** జీవితం అనేది నల్లేరుపై నడకకాదు. భగవంతుడు ఒక్కో కుటుంబానికి ఒక్కో పరీక్ష పెడతాడు. ఆ పరీక్షను ఎదుర్కొనే శక్తిని కూడా ఇస్తాడు. పరీక్షను సవాలుగా తీసుకుని అధిగమించే వారే విజేతలుగా నిలుస్తారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ విద్యలో ప్రారంభించిన సంస్కరణలను జూన్ నెలాఖరుకు పూర్తిచేస్తాం. బాలికావిద్యకు పెద్దపీట వేస్తూ విద్యావ్యవస్థలో మార్పులు తేవాలని నేను యువగళం పాదయాత్ర చేసేటప్పుడే నిర్ణయించుకున్నా. అధికారంలోకి వచ్చాక మహిళలను గౌరవిస్తూ పాఠ్యపుస్తకాల ఇంటిపనుల చిత్రాలను స్త్రీ, పురుషులకు చెరోసగం కేటాయించాం. తల్లిదండ్రులు కలలు నెరవేర్చడానికి విద్యార్థులు కష్టపడటంతో ఇష్టపడి చదవాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాం. అందువల్లే ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు వచ్చాయి. ఉన్నత విద్యలో పూర్తి ఫీజు రీ ఎంబర్స్ మెంట్, పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుచేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్నిరకాలుగా అండగా నిలుస్తాం. ఇప్పుడు మీరు సాధించిన విజయాలు చూసి తర్వాత బ్యాచ్ విద్యార్థులు స్ఫూర్తి పొందాలి. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు కన్నా తక్కువకాదని మీరు సాధించిన ఫలితాలే నిదర్శనం. వందరోజుల యాక్షన్ ప్లాన్ తో మంచి ఫలితాలు సాధించిన అధికారులకు అభినందనలు.

**పేదరికం నుంచి బయటపడేసే ఆయుధం విద్య!..** విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... ఈరోజు అద్భుత విజయాలు సాధించిన ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులను చూస్తుంటే రెండు కళ్లు సరిపోవడం లేదు. మంత్రి లోకేష్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులంటే అమితమైన ప్రేమ. విద్య అనేది పేదరికం నుంచి బయటపడేసే బలమైన ఆయుధం. సమాజంలోని జటిల సమస్యల పరిష్కారం విద్యద్వారా మాత్రమే సాధ్యం. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు సాధించిన ఈ విజయాలు భవిష్యత్ బ్యాచ్ లకు స్ఫూర్తినిస్తాయి. మీ నుంచి సునితా విలియమ్స్, సుందర్ పిచాయ్, అబ్దుల్ కలామ్ వంటి మేధావులు రావాలి. జూనియర్లను ప్రోత్సహించి ప్రభుత్వ బడులు ప్రైవేటుకు తక్కువకాదని చాటిచెప్పాలని కోరారు. పాఠశాల విద్యశాఖ కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ... ఈరోజు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన విజయాలు వారి భవిష్యత్తుకు నిచ్చెన మెట్లు. మీలో చాలామంది ఐఎఎస్ కావాలని తమ మనోగతాన్ని వ్యక్తం చేయడం ఆనందంగా ఉంది. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఇదొక ప్లాట్ ఫాం లాంటిది. వచ్చేఏడాది టాప్ -20లో అత్యధికులు ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఉండేలా కృషిచేస్తాం. డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తిచేసి వందరోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకతరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు.

**డ్రీమ్ వాల్ పై విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలు..** ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో తమ లక్ష్యాన్ని వివరిస్తూ డ్రీమ్ వాల్ పై మనోగతాన్ని తెలియజేశారు. ఐఎఎస్ అయి దేశానికి, రాష్ట్రానికి సేవలందించాలని భావిస్తున్నట్లు చంద్రకళ, సమీర, సుచరిత, అక్షిత, సాయిరామ్, కీర్తిక, డ్రీమ్ వాల్ పై తమ మనోభావాలను వెల్లడించగా, అనంతపురానికి చెందిన లక్ష్మీనరసింహారెడ్డి ఏరోనాటికల్ ఇంజనీర్ కావాలన్నది తమ లక్ష్యంగా వాల్ పై రాశాడు. తాము డాటా సైంటిస్ట్ కావాలని ఉందని తిరుపతికి చెందిన అనీష్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలని ఉందని దాక్షిణ్య (అనంతపురం), దివ్యశ్రీ (బాపట్ల), డాక్టర్ అయి పేదలకు సేవచేస్తామని హర్షిత (శ్రీకాకుళం), ఆశాజ్యోతి (అనకాపల్లి), ఇన్ కంటాక్స్ ఆఫీసర్ కావాలని ఉందని సంతోష్ (చీరాల) రాశారు. ఆ తర్వాత గ్రాటిట్యూడ్ వాల్ పై జీవితంలో తమ ఉన్నతికి కృషిచేసిన తల్లిదండ్రులు, టీచర్ల పేర్లను లిఖించారు. విలువలపై అవగాహన పెంపొందించే వాల్యూస్ జంగా బ్లాక్ ద్వారా జీవితంలో తమ ప్రాధాన్యతలను వ్యక్తీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఎపిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై రేషన్ వ్యాన్‌లు ఉండవు..

## దుకాణాల ద్వారానే పీడీఎస్ బియ్యం పంపిణీ..



**అమరావతి, మే 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఇకపై రేషన్ వ్యాన్‌లు ఉండవని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని చెప్పారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. గతంలో పీడీఎస్ వ్యవస్థను కుట్ర పూరితంగా నాశనం చేశారని, 9 వేలకు పైగా వ్యాన్‌లు ఏర్పాటు చేసి రూ.18 వేల కోట్లు దుర్వినియోగం చేశారని మంత్రి నాదెండ్ల ఫైర్ అయ్యారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను మంత్రి నాదెండ్ల మనోహర్ సమాచార మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి మీడియాకు వెల్లడించారు. గతంలో పీడీఎస్ వ్యవస్థను కుట్ర పూరితంగా నాశనం చేశారు. 9 వేలకు పైగా వ్యాన్‌లు ఏర్పాటు చేసి రూ.18 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. గత ప్రభుత్వ తీరుతో వినియోగదారులకు సమస్యలు వచ్చాయి. బియ్యం ఏ విధంగా రవాణా జరుగుతుందో తనిఖీ చేశాం. రేషన్ కోసం వ్యాన్‌లు తెచ్చిన తర్వాత బియ్యం మాఫియా పెరిగింది. వ్యాన్ డ్రైవర్లు కూడా సిండికేట్‌లో భాగస్వాములు అయ్యారు. ఇకపై రేషన్ వ్యాన్‌లు ఉండవు. జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తాం. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేస్తాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. దీపం 2 పథకంలో గ్యాస్ సబ్సిడీ నేరుగా వినియోగదారుల ఖాతాలోకి బదిలీ అవుతుంది' అని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.

# ఉగ్రవాదాన్ని ఎగ దోస్తోన్న పాకిస్థాన్


## - మనం సైతం.. దేశం కోసం తిరంగా ర్యాలీలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్




**హైదరాబాద్,మే 20 (వార్తాప్రభ) :** భారత దేశంతో పాకిస్థాన్ దశాబ్దాలుగా కొనసాగిస్తూనే ఉందని, నేరుగా తలపడితే భారత్ ను గెలవలేమని భావించిన పాకిస్థాన్ దొంగ దారిన దెబ్బ తీసేందుకు ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. మోడీ నాయకత్వంలో ప్రపంచంలో అతి వేగంగా ఎదుగుతున్న భారత దేశాన్ని ఇబ్బందులు పెట్టాలన్న దుర్మార్గమైన ఆలోచనతో పాకిస్థాన్ కుయుక్తులకు అడ్డుకట్ట వేసేలా ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. మంగళ వారం సాయంత్రం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పట్టణంలోని ఎండిఓ కార్యాలయం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకోవాలని ప్రతి భారతీ-యుడు కోరుకున్నారని, కలలో కూడా ఊహించని విధంగా ఉగ్రవాదులను శిక్షిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ సైతం వ్యాఖ్యానించారని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. భారత్ వస్తే ఎలా బుద్ధి చెబుతామో మన సైనికులు ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్ కు రుచి చూపించారని అన్నారు. భారత సైన్యానికి తోడుగా అండగా మేమున్నామని ప్రధాని మోడీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మనం సైతం.. దేశం కోసం తిరంగా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. సుశిక్షితులైన మన బలగాలు పాకిస్థాన్ దాడులను సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా వారి వైమానిక స్థావరాలు, సైనిక శిబిరాలను ధ్వంసం చేశాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతోన్న తరుణంలో త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా ఆధ్వర్యంలో మేడ్చల్ ఎం డి ఓ ఆఫీస్ నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించిన తిరంగా యాత్ర లో ఎంపీ ఈటెల రాజేందర్ తో పాటు ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శీను, విక్రం రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు, మేడ్చల్ జిల్లా మహిళ అధ్యక్షురాలు లక్ష్మి ,కిషోర్, రవీందర్ రెడ్డి, రాకేష్ గౌడ్ వివిధ సంఘాల నాయకులు అధ్యక్షులు పాల్గొన్నారు.

# కిలోల కొద్దీ బంగారం ఎందుకొన్నారు ...?

## మద్యం కుంభకోణం కేసులో అందర్నీ బుక్ చేపించిన వాసుదేవ రెడ్డి కార్లో దొరికిన బంగారు కొనుగోలు రసీదుల సాక్ష్యం..!



**విజయవాడ,మే 20 (వార్తాప్రభ) :** ఏపీలో ఇప్పుడు మద్యం కుంభకోణంపై పెద్ద చర్చే నడుస్తోంది. అన్ని కేసుల కంటే కూడా ఈ కేసే ఇప్పుడు ప్రధాన కేసుగా మారిపోయింది. రాజకీయ నేతల అరెస్టులు తప్పించి%ౌ% దాదాపుగా అన్ని రకాలుగా ఈ కేసు సంచలనాలకే కేరాఫ్ అడ్రెస్ గా మారింది.ఇలాంటి ఈ కేసు ఓ కీలక అదికారి అత్యుత్సాహం, హైరానా, ఆదుర్దా కారణంగా బయటపడిపోయిందన్న విషయం ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. ఏపీ బీవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీబీసీఎల్) ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి అతి జాగ్రత్త వల్లే ఈ కుంభకోణం బయటపడిపోయిందని తాజాగా తేలింది. వాస్తవంగా ఓ పార్టీ ప్రభుత్వం అదికారం నుంచి దిగిపోతే.. ఆ సమయంలో తన అక్రమాలు బయటపడకుండా ఉండేలా పలు పత్రాలను మాయం చేస్తూ ఉంటుంది. ఇటీవలి కాలంలో ఈ తరహా యత్నాలు బాగానే పెరిగిపోయాయి. అయితే ఏదో గుట్టు చప్పుడు కాకుండా జరగాల్సిన కార్యక్రమాలను వాసుదేవరెడ్డి హైరానా పడిపోయి.. దాదాపుగా తన కార్యాలయాన్నే ఆయన ఊడ్చేసే యత్నం చేశారు. అప్పటికే మద్యం విక్రయాల్లో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించిన కూటమి పార్టీలు అదికారంలోకి వచ్చాక ఇంత జరుగుతూ ఉంటే ఊరకే కూర్చోవు కదా. ఏపీబీసీఎల్ లో కీలక పత్రాలను మాయం చేస్తున్నారంటూ వాసుదేవరెడ్డిపై కూటమి సర్కారు కేసు నమోదు చేసింది. అప్పటికే వాసుదేవరెడ్డి పత్రాలను మాయం చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే కేసు నమోదు చేసిన పోలీసులు వాసుదేవరెడ్డి కారు, ఇల్లు, కార్యాలయం తదితరాలను సోదా చేశారు. ఈ సోదాల్లో కిలోల కొద్దీ బంగారం కొనుగోలు చేసిన రషీదులు కొన్ని బయటపడ్డాయట. అదేంటీ..? బంగారం అయితే ఏ గ్రాముల లెక్కనో, తులాల లెక్కనో కొంటారు. గానీ వీళ్లేంటీ ఏకంగా కిలోల లెక్కన కొన్నారంటూ మరింత లోతుగా దర్యాప్తు చేస్తే మద్యం కుంభకోణం జరిగిన మాట వాస్తవమే అని ఆధారాలతో సహా బయటపడిపోయింది. వాస్తవానికి వాసుదేవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ అదికారి కాదు. కేంద్ర సర్వీసు అయిన ఐఆర్టీఎస్ కు చెందిన అదికారి. వైసీపీ అదికారంలోకి రాగానే.. జగన్ ఆయనను డిప్యూటేషన్ మీద ఏపికి తీసుకువచ్చి ఏపీబీసీఎల్ ఎండీగా కీలక పోస్టింగ్ ఇచ్చారు. ఇంకేముంది పిలిచి మరీ ఇంతటి కీలక పోస్టు ఇస్తే.. జగన్ చెప్పినట్టు చేయక చస్తారా? అందులోనే తన సామాజిక వర్గానికి చెందిన నేత తనను నమ్మారంటూ మరింత జోరుగా దందాను సాగించినట్లు ఉంది. తీరా ప్రభుత్వం పడిపోయాక తన గురువును రక్షించేందుకు ఆయన పడరాని పాట్లు పడ్డారు. ఆ పాట్లతోనే ఆయన మొత్తం ముఠాలోని సభ్యులను అడ్డంగా బుక్ చేసి పారేశారు.

# ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల... విషెస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

- ఏపీ ఐసెట్-2025 ఫలితాలు విడుదల
- 95.86 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత
- మొదటి ర్యాంకు సాధించిన మేకా మనోజ్
- మంత్రి నారా లోకేశ్ నుంచి విద్యార్థులకు అభినందనలు

**అమరావతి,మే 20 (వార్తాప్రభ) :** ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఐసెట్-2025) ఫలితాలు గురువారం వెలువడ్డాయి. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.in/ICET ద్వారా తెలుసుకోవచ్చు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి పర్యవేక్షణలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. మే 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 93 కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని ఒక కేంద్రంతో కలిపి మొత్తం 94 కేంద్రాల్లో రెండు సెషన్లలో ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఐసెట్ పరీక్షకు మొత్తం 37,572 మంది దరఖాస్తు చేసుకోగా, 34,131 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 32,719 మంది అర్హత సాధించారు. అంటే, ఉత్తీర్ణతా శాతం 95.86%గా నమోదైంది.

**మీ ఉజ్వల భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు: నారా లోకేశ్..** ఈ సందర్భంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. "ఏపీ ఐసెట్ లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. ఫలితాలు ఇప్పుడు https://cets.apsche.ap.gov.in/ICET , వాట్సాప్ గవర్నెన్స్ నెం. 9552300009 లో అందుబాటులో ఉన్నాయి. మీ ఉజ్వల విద్యా భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.


**ఐసెట్-2025 టాపర్ల వివరాలు ఇలా ఉన్నాయి...** మేకా మనోజ్ 197.91 మార్కులతో మొదటి ర్యాంకు కైవసం చేసుకోగా, డి. సందీప్ రెడ్డి 179.51 మార్కులతో రెండో ర్యాంకు, ఎస్. కృష్ణ సాయి 178.51 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. అలాగే, వల్లూరి సాయిరామ్ సాత్విక్ 175.69 మార్కులతో నాలుగో ర్యాంకు, రావూరి మాధుర్య 175.45 మార్కులతో ఐదో ర్యాంకును దక్కించుకున్నారు.


**పాస్‌పోర్టు పోయినది**

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ, ఆర్.ఇ.కాలనీ, కాల్టెక్స్ రోడ్డు, రైల్వే క్వార్టర్స్, ప్లాటు నెం.460-డి కాపురస్తుడు చిలుమూరి రవీంద్రబాబు గారి కుమారుడు చిలుమూరి వెంకట సాయిచైతన్య అను నేను ది.13-05-2025వ తేదీన ఇంటి వద్ద నుండి గాంధీనగర్ ఏరియాలో జిరాక్సు సెంటర్‌కు వచ్చియుండగా నా బండికి తగిలించి ఉన్న సంచిలో విజయవాడలో ది.14-10-2022న జారీచేసిన పాస్‌పోర్టు నెం.డబ్ల్యు5811155 మరియు కొన్ని కాగితములు పోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 7995171592


# పవన్ ఎలా ఉన్నా.. బాబుపై మాత్రం మామూలుగా లేదుగా.!



**విజయవాడ, మే 20 (వార్తాప్రభ) :** ప్రభుత్వంలో ఉన్న నాయకులపై ఒత్తిడి సహజం. తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు .. తమ కోరికలు తీర్చాలని నాయకులు.. కోరుకోవడం కామన్ అయిపోయింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇదేసమయంలో తమకు ఎప్పుడు న్యాయం చేస్తారా? అని నాయకులు ఎదురు చూస్తున్నారు. ఈ రెండు అంశాలు ఏ ప్రభుత్వం ఉన్నా.. కామనే. అయితే.. సాధ్యమైనంత వరకు ఈ రెండు విషయాలను పరిష్కరించేందుకు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ప్రయత్నిస్తూనే ఉంటారు. అయితే.. ఈ విషయంలో చంద్రబాబుపై ఉన్న ఒత్తిడి.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్‌పై లేకపోవడం గమనార్హం. సూపర్ సిక్స్ విషయాన్ని పక్కన పెడితే.. పదవుల విషయంలో చంద్రబాబు చుట్టూ.. ఇప్పటికీ.. తమ్ముళ్లు ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. నిజానికి 100కు పైగా పదవులు పంచినా.. టీడీపీలో సీనియర్లు ఇంకా వెయిటింగ్ లిస్టులోనే ఉన్నారు. దీంతో వీరంతా తమకు బాబు ఎప్పుడు న్యాయం చేస్తారా? అని ఎదురు చూస్తున్నారు. దీంతో మెజారిటీ నియోజకవర్గాల్లో ఇదే చర్చ సాగుతోంది. ఏ ఇద్దరు సీనియర్లు కలుసుకున్నా.. పదవుల వ్యవహారమే చర్చకు వస్తోంది. కానీ.. పవన్ విషయానికి వస్తే.. ఆయన ఇవ్వాలని అనుకున్న పదవులను అందరికీ దాదాపు ఇచ్చేశారు. ఇక, వచ్చేవాటిలో పదవులు ఎలానూ వస్తాయి కాబట్టి.. కీలక నాయకులు దాదాపు కొలిక్కి వచ్చేశారు కాబట్టి.. పవన్ ఖేఫికర్‌గా ఉన్నారు. కానీ, చంద్రబాబు పరిస్తితి అలా లేదు. ఇక, మరో కీలక విషయంలోనూ.. బాబు ఇబ్బందులు పడుతున్నా రు. వైసీపీ హయాంలో చంద్రబాబును జైల్లో పెట్టి, నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టిన జగన్ పరిస్థితిని వారు ప్రశ్నిస్తున్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ జైలుకు వెళ్లడంతో కొందరు శాంతించారు. కొడాలి నానిపై కసి ఉన్నా.. ఆయన అనారోగ్యం నేపథ్యంలో ఈ విషయం చర్చకు రావడం లేదు. అయితే.. జగన్ విషయాన్ని మాత్రం తమ్ముళ్లు వదిలి పెట్టడం లేదు. దీంతో ఆయనను ఎప్పుడు జైలుకు పంపిస్తారంటూ.. టీవీ డిబేట్లలో చర్చిస్తున్నారు. ఈ వ్యవహారం కూడా బాబుపై ఒత్తిడి పెంచుతుండడం గమనార్హం.

## మోపిదేవి సుబ్బారాయుడిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర..



**మోపిదేవి/అవనిగడ్డ,మే 20 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా,మోపిదేవిలో కొలువైన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు గనులు & భూగర్భ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన కొల్లు రవీంద్రకు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్రను ఆలయ మర్యాదలతో శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ముందుకు వెళతాం

● ప్రెసీడింగ్ అధికారిణి ఆర్డీవో మాధురి



**విస్సన్నపేట,మే 20 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి 11 మంది కార్పొరేటర్లు హాజరు కావాలని వారు హాజరు కాకపోవడంతో కోరం లేనందున మంగళవారం సంపూర్ణ సమాచారాన్ని ఎన్నికల కమిషన్ కు పంపుతున్నట్లు ప్రెసీడింగ్ అధికారి ఆర్డీవో మాధురి మీడియా సమావేశంలో తెలియజేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు వచ్చేవరకు ఎన్నిక ప్రక్రియకు పులిస్టాప్ పడినట్లేనని సర్వత్రా అనుకుంటున్నారు.

## మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా చింతల ఏకగ్రీవం



**పెనుగంచిప్రోలు,మే 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షతన మండల కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు మండల అధ్యక్ష ఎన్నిక కొరకై మండల స్థాయి కార్యకర్తల సమావేశం సోమవారం రాత్రి నిర్వహించారు. మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా తిరిగి చింతల సీతారామయ్యను మండలంలోని నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఆమోదించారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ 2001 నుండి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా మండలంలో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ఒక క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకువచ్చారని అలాగే మండలంలో ఏ ఒక్క కార్యకర్తకు అవసరం వచ్చిన ముందుంటూ వారిని ఆదుకునేవారని కొనియాడారు. అనంతరం మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పార్టీ అధ్యక్షులను శాసనసభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీనియర్ తెదేపా నాయకులు వేగినేటి గోపాలకృష్ణమూర్తి, తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్లు కర్ల వెంకటనారాయణ, కాకాని శ్రీనివాసరావు, మాజీ జెడ్ పిటి సి గజ్జి కృష్ణ మూర్తి, మండల స మైఖ్య అధ్యక్షురా లు. కర్ల. కోటేశ్వరి, పొన్నం బాలాజీ, సంద్రు పట్ల. లక్ష్మి నరసింహ రావు. గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ ఎస్సీ సెల్ నాయకులు జిల్లేపల్లి సుధీర్ బాబు, చెంచు రమేష్ బాబు, మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక, ప్రజా సంఘాల అధ్వర్యంలో నిరసన,దర్నా





**ఆగిరిపల్లి, మే 20 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లిలో వివిధ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, దేశ సరిహద్దు నందు నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యం లో జూలై 09 వ తేదీ కు వాయిదా పడిన నేపథ్యం లో ఉపాధి హామీ పథకానికి సంబంధించి 100రోజులనుండి 200రోజులు పనికల్పించాలని ,600వేతనం పెంచాలని ,వారికి కనీస వసతులు అన్ని కల్పించలని కార్మిక వర్గ సమస్య ల పరిష్కారం కొరకు మరియు 4లిలేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగిరిపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ,ఎం డి వో ఆఫీస్ ,ఏ పీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మెమొరాండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆగిరిపల్లి మండల సి ఐ టి యు నాయకులు ముత్యాల నరేశ్ ,వ్యవసాయకార్మికసంగా నాయకులు సత్తు కొటేశ్వరావు, sk భాష ,కిరణ్ కుమార్ , శామ్యూల్ ,స్టాలిన్ ,అజునరావు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల ధర్నా



**కాకినాడ,మే 20 (వార్తాప్రభ) :** కార్మికుల మెడకు ఉరితాడైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసం 26 వేలు చెల్లించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని, డిమాండ్ చేస్తూ మంగళవారం కాకినాడలో జిల్లా కలెక్టర్ కార్యాలయం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అలాగే అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్, యనిమేటర్లు వంటి స్కీం వర్కర్ల అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను పరిశ్రమల యాజమాన్యాలకు, కార్పొరేట్లకు, మోడీ ప్రియ మిత్రులకు లాభదాయకమని, దేశంలో కష్టించి పనిచేసే 90 శాతం మంది ప్రజాలైన కార్మిక వర్గానికి, ఉద్యోగులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉరితాడు వంటివని విమర్శించారు. ఇవి అమలులోకి వస్తే ఇప్పటి వరకు కార్మికుల హక్కులైన పర్మినెంట్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి, ప్రమాద నష్టపరిహార చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రద్దు చేయడబతాయని తెలిపారు. బ్రిటిష్ పాలన రోజులో బానిస బ్రతుకులు తిరిగి రాబోతున్నాయని కార్మిక వర్గాన్ని హెచ్చరించారు. అందువల్ల కేంద్రంలో ఉన్న 11 కార్మిక సంఘాలు ఉమ్మడిగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసి ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయించుకోవాలని ఉద్యోగులకు కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకట్రావు, ఆశా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి భారతి, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రకాశరావు, పెంక్షనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్తిరాజు, వివోఏ జిల్లా ఉపాధ్యక్షురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ టవర్ల ఆధునీకరణకు పవర్ కట్ ఆరు గంటలు


● విద్యుత్ అంతరాయం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం5 గంటల మధ్య 15 రోజులపాటు ● జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,మే 20 (వార్తాప్రభ) :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల విద్యుత్ డిమాండ్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్తు టవర్లు లైన్లు ఆధునీకరణ వంటి పనుల నిర్వహణ నిమిత్తం జిల్లాలో రామచంద్రపురం డివిజన్, కొత్తపేట డివిజన్లోని ఆత్రేయపురం రావులపాలెం కొత్తపేట మండలాల్లో మినహా మిగిలిన మండలాలలో విద్యుత్ పవర్ కట్ ముందుగా నిర్దేశించిన గ్రామాలలో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఏపీ ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి విద్యుత్ టవర్లు ఏర్పాటు సందర్భంలో విద్యుత్ పవర్ కట్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 90 టవర్లు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు 60 టవర్లు నిర్మించినట్లు మిగిలిన 30 టవర్లు నిర్మాణానికి సంబంధించి రోజుకు రెండు చొప్పున నిర్మించనున్నట్లు తెలిపారు వీటిని నిర్మాణ సందర్భంలో విధించే విద్యుత్ అంతరాయ సమయాలను, గ్రామాలను ముందుగా తెలియజేయడం జరుగుతుందని ఆ మేరకు వినియోగదారుల సహకరించాలన్నారు. విద్యుత్ అంతరాయాలను ఉదయం 11 గంట నుండి 5 గంటల మధ్య సమయంలో విధించడం జరుగుతుందన్నారు.సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్న నేపథ్యంలో ఈ విద్యుత్ అంతరాయాలను ప్రకటిస్తారన్నారు.స్థానిక విద్యుత్ అవసరాలలో 20 శాతం మేర ఈ పనుల నిమిత్తం కోత విధించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి విద్యుత్ అంతరాయాలు (పవర్ కట్లు) విధించలేదని ఆయన స్పష్టం చేశారు. ఏపీ ట్రాన్స్కో అధికారులు టవర్లు నిర్మాణ సందర్భంలో విధించే విద్యుత్ అంతరాయాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ముందుగాతెలియజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.రొటేషన్ పద్ధతిలో ఎవరికి పెద్దగా ఇబ్బందులు లేకుండా ఒక సబ్ స్టేషన్లో ఉన్న నాలుగు పీడర్లు ఉంటే రోజు కొక పీడర్ చొప్పున ఒక గంట పాటు విద్యుత్ అంతరాయాన్ని విధించడం జరుగుతుందన్నారు.జిల్లా గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగానికి ఎటువంటి విద్యుత్తు అంతరాయాలను విధించరాదని 24/7 త్రాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా ఉండాలని ఏపీ ట్రాన్స్కో ఇంజనీర్లును ఆదేశించారు. సరాసరిన కేవలం అమలాపురం డివిజన్లో మాత్రమే 24 గంటల వ్యవధిలో కేవలం 3 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.ఏపీ ట్రాన్స్కో విశాఖపట్నం జోనల్ చీఫ్ ఇంజనీర్ బి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లా స్థాయి అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్తు లైన్ ఆధునీకరణ వంటి పనుల నిమిత్తం విద్యుత్ అంతరాయాలను15 రోజులు పాటు విధించడం జరుగుతుందన్నారు. దీనికి విద్యుత్ వినియోగదారులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్సీ ఎస్. రాజబాబు, గ్రామీణ నీటి సరఫరా,పారిశుద్ధ్య శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి,ఇరు విభాగాల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం లో అట్టహాసంగా మినీ మహానాడు


● గజమాలతో ఎమ్మెల్యే కు స్వాగతం పలికిన లంక లితీష్,టీడీపీ శ్రేణులు





**మైలవరం,మే 20 (వార్తాప్రభ) :** స్థానిక ఎస్ వి ఎస్ కళ్యాణమంటపం లో మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాదు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మినీ మహానాడు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.మైలవరం తెలుగు యువత అధ్యక్షుడు లంక లితిష్ బైక్ ర్యాలీ తో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు కి ఘన స్వాగతం పలికినారు.సభ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే వసంత ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మినీ మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కార్యకర్తలని ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని దేశ ప్రజల కు చాటి చెప్పిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని,కార్యకర్తలతో బలంగా ఉన్నా పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. కార్యకర్తలు క్రమశిక్షణ, చిత్త శుద్ధి కి మారు పేరు కలిగిన పార్టీ ఏదయినా ఉంది అంటే ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు.ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ పేరు నలుదిశలా వ్యాపించేలా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కలసి పని చెయ్యాలియని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు,తెలుగు యువత,పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# పశుపోషకులకు అండగా కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్





**కృత్తివెన్ను,మే 20 (వార్తాప్రభ) :** రైతులకు పశు పోషకులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం నాడు కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామంలో పశు వైద్యశాల నందు 50% సబ్సిడీ తగ్గింపు ధరతో పశువుల దాణాను అందించే కార్యక్రమంలో కాగిత పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా రైతులకు 50 శాతం సబ్సిడీతో దాణాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్తివెన్ను మండలానికి మొత్తం 16.3 టన్నుల(16,300కే జి)ల దాణా సరఫరా చేయబడిందని, ఈ మొత్తాన్ని మండలంలోని రెండు స్టాక్ పాయింట్లను అనగా నీలిపూడి గ్రామం నందు ఎనిమిది టన్నులు మరియు నిడమర్రు సచివాలయం వద్ద 8.3 టన్నులు దిగుమతి చేయడం జరిగిందన్నారు. ఈ దాణా మొత్తం ఖరీదు 1110?కాగా 50 సబ్సిడీపై 555? ఇస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగపరుచుకుని పాడి పరిశ్రమను అభివృద్ధి పరచాలని ఆయన ఆకాంక్షించారు. తదుపరి 5 లక్షల రూపాయలతో వేసిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను టిడిపి మండల అధ్యక్షులు మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసి రావు , టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య డిసి చైర్మన్ నెక్కంటి విజయ్ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కూనసాని చిన్నా, మండల పశు వైద్యాధికారి నాగిశెట్టి సుశాంత్ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది,జనసేన కృత్తివెన్ను మండల అధ్యక్షుడు తిరుమణి రామాంజనేయులు గ్రామ సర్పంచ్ పాశం కృష్ణ నీలిపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు పాశం సూరిబాబు నీలిపూడి గ్రామ జనసేన అధ్యక్షులు పాశం ఆదిశేషారావు నీలిపూడి గ్రామ యూత్ ప్రెసిడెంట్ బుద్దన బాబి,చేకూరివెంకట్రావు,కొండ, గ్రామంలోని ప్రజలు గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# కృత్తివెన్ను మండల జనసేన అధ్యక్షుడు ని ఘనంగా సత్కరించిన....నీలిపూడి జనసేన యూత్

**కృత్తివెన్ను,మే 20 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల జనసేన పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి నీలిపూడి గ్రామానికి విచ్చేసిన తిరుమణి రామాంజనేయులు ఘనంగా సత్కరించిన నీలిపూడి జనసేన యూత్. నీలిపూడి జనసేన యూత్ తరుపున బుద్దన బాబీ, గ్రామ జనసేన అధ్యక్షుడు పాశం ఆదిశేష రావు, అలాగే గ్రామంలోని జనసేన కార్యకర్తలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామాంజనేయులు ఘనంగా సత్కరించారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు “భేరి”



**హైదరాబాద్,మే 20 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆహ్వానం మేరకు వారి సోదరుడు పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్పీ గంగారాం యాదవ్ పుత్రుని రిసెప్షన్ కు హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా మియాపూర్ నార్నే కన్వెన్షన్ లో జరిగిన రిసెప్షన్ కు భేరి రామచంద్ర యాదవ్ హాజరై నూతన వధూవరులు చిరంజీవి రాజ్ సమీర్ యాదవ్ మరియు చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి వర్షితను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో హాయిగా జీవించాలని, నేటి సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరి బాబు యాదవ్, మెదక్ జిల్లా అధ్యక్షులు నరసింహ ముదిరాజ్, రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ముదిరాజ్ శ్రీ దాస్ శ్రీనివాస్ యాదవ్ ,రాము నర్సింగ్ ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలు సరోజమ్మ మహిళా కార్యదర్శి వెంకటమ్మ, మక్బూల్ భాయ్, కొత్తగూడ కుమార్ ముదిరాజ్ మరియు అభిమానులు బీసీ కార్యకర్తలు బి సి ఐక్య వేదిక నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## అవును వాళ్ళిద్దరూ ఒకటయ్యారు



**ఎవిస్సన్నపేట,మే 20 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి టిడిపి వైసిపి పార్టీలు హెూరా హెూరీగా తమ ఆధిక్యతను నిరూపించుకునేందుకు గత రెండు రోజులుగా ఎత్తుకు పై ఎత్తులు వేసుకుంటున్న సంగతి సర్వత్రా తెలిసిందే. ఇటీవల దూరంగా ఉన్న తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఆలపాటి రమేష్ రెడ్డిలు తిరువూరు నగలపాలిక ఎన్నికల ఇష్యుతో రామలక్ష్మణుడుల వలె ఒకే లక్ష్యంతో పోరాటం మొదటి రోజు మాట్లాడుకోవడం రెండవ రోజు రేపుడి ప్రధాన రహదారిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ను టిడిపి శ్రేణుల సహకారంతో అడ్డుకోవడం ఈ పరిణామాల దృశ్య రాజకీయాలలో శాశ్వత శత్రువులు ఎవరూ ఉండరు అని అందరు అనుకుంటున్నారు.

## ఈనెల 22 తేదీ హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర బైక్ ర్యాలీ



**అమలాపురం,మే 20 (వార్తాప్రభ) :** విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఈ నెల 22 తేది బుధవారం శోభాయాత్ర , భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నమని ఈ కార్యక్రమంలో హిందూ యువత భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందు పరిషత్ పిలుపు ఇచ్చింది.సుభద్ర నర్సింగ్ హెూమ్ సీనియర్ వైద్యులు, అయ్యాం గారి వెంకటేశ్వరరావు, రాళ్లపల్లి తాపేశ్వరరావు, కుమార్ లు మాట్లాడుతూ ఎస్ కే బి ఆర్.కాలేజీ రోడ్డు, శ్రీ విజయ త్రిముఖ గణపతి ఆలయం వద్ద నుండి ఈ శోభాయాత్ర ప్రారంభమవుతుందని అమలాపురం పట్టణ పుర వీధుల్లో కొనసాగి పేరూరు వై.జంక్షన్ కోదండ రామాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు.ఈ శోభాయాత్ర, బైక్ ర్యాలీలో హిందూ యువత భారీగా పాల్గొనాలని,హిందూ సంప్రదాయన్ని గౌరవించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని భజరంగ్ దళ్ కమిటీ సభ్యులు శిరంగు నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన గోవిందరెడ్డికి పవన్ కల్యాణ్ అభినందనలు

● విశాఖ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ఏకగ్రీవం● తమ పార్టీ నేతకు కీలకపదవి దక్కడం పట్ల పవన్ హర్షం

● అభినందనలు తెలుపుతూ ప్రకటన విడుదల



**అమరావతి,మే 20 (వార్తాప్రభ) :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. గోవిందరెడ్డి విశాఖ 64వ డివిజన్ లో జనసేన కార్పొరేటర్ గా ఉన్నారు. తమ పార్టీకి చెందిన నేత డిప్యూటీ మేయర్ కావడం పట్ల జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. “64వ డివిజన్ లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన గోవిందరెడ్డి పార్టీ సిద్ధాంతాలు, విధివిధానాలకు అనుగుణంగా అనునిత్యం పనిచేస్తారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. గోవిందరెడ్డి డిప్యూటీ మేయర్ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తారని, నగర అభివృద్ధికి, మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తారని, సదా ప్రజల పక్షాన నిలుస్తారని ఆకాంక్షిస్తున్నాను” అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## వైభవోపేతంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

**ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,మే 20 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వారి విగ్రహ ప్రతిష్టాపన మరియు శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని వివాహ మహోత్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్,గణేష్ ముదిరాజు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్,మల్లేష్ గౌడ్, చింతల రాజు మరియు శివరాత్రి బిక్షపతి,శివరాత్రి మల్లేష్,పల్లపు యాదయ్య, ఇరగదిండ్ల నర్సింలు,ఇరుగదిల్ల రవి, పల్లపు మధుకర్,కుంచం రమేష్, పల్లపు వీరయ్య, ఇరుగ దిండ్ల శేఖర్,ఇరుగదిండ్ల నాగరాజు,ఇరుగదిండ్ల పరశురాం,ఇరగ దిండ్ల యాదగిరి,వరి కుప్పల కృష్ణ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం

**శాసనసభ్యులు అరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,మే 20 (వార్తాప్రభ)::** మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసాలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు,పీఏసీ చైర్మెన్ అరికపూడి తో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మెషిన్లను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఇంట్లోనే మైనారిటీ మహిళలకు ఉపాధి కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీకాంత్,శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,అధ్యక్షులు వీరేశం గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పద్మారావు,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**జవహర్ నగర్, మే,20: (వార్తా ప్రభ)** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండల్ జరిగినటువంటి.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మదర్ తెరిసా హైస్కూల్లో 19.సంవత్సరాల తర్వాత పదవ తరగతి చదివిన . పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం షామీర్పేట్ సమ్మర్ గ్రీన్ రిసార్ట్ లో ఘనంగా నిర్వహించారు 19.సంవత్సరాల అనంతరం 22 మంది పూర్వ విద్యార్థులు సెలబ్రేషన్ నిర్వహించగా స్నేహితులందరూ ఒక్కటే చోట ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు అందరూ అలనాటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం జరిగింది. పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. ఉపాధ్యాయులు నిజమైన ఆసక్తి విద్యార్థులని వాళ్ళు ప్రయోజకులైనప్పుడే తమకు సంతోషంగా ఉంటుందన్నారు. మనిషి నిజమైన అభివృద్ధి ఇతరులకు సహాయం. చేసినప్పటికీ పాఠశాల స్నేహం ఎప్పటికీ కలిసి ఉంటుందని కష్టాలలో ఒకరికొకరు సాయం సహకారాలు అందించినప్పుడే బలమైన స్నేహం ఏర్పడుతుందన్నారు. ప్రవేట్ ఉద్యోగులు వ్యాపారాలు చేస్తే జీవితంలో ఇంత ఎత్తుకు కలిగిన విద్యార్థులు చూస్తే తమకు నిజమైన ఆనందం కలగజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో.గిరి. వంశీ. రవికాంత్ రెడ్డి. అశోక్. శ్రీకాంత్.గోవింద్ రమేష్. కొండలరావు. రవి. విజయలక్ష్మి.సుధారాణి.దీపిక లావణ్య. మీనాక్షి. తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**వికారాబాద్, మే,20: (వార్తా ప్రభ)** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో నేషనల్ హైవే 163 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని డిన్నర్ కు వెళ్లి వెళ్తున్న ఒక బస్సు, వెనుక నుంచి ఢీ కొట్టింది. బస్సులో సుమారు 60 మంది ఉన్నట్టు సమాచారం. నలుగురు బస్సులో ఇరుక్కుని మృతి చెందారు. స్థానికులు పోలీసులు మృతదేహాలను అతి కష్టంగా బయటకు తీసారు. పరిగి లో డిన్నర్ కు హాజరై తిరిగి తమ గ్రామానికి ట్రావెల్స్ బస్సులో వెళుతుండగా ఘటన జరిగింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందన వెల్లి గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. క్షతగాత్రులను మృతదేహాలను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కల్వర్టు నిర్మాణాలతో సురక్షితమైన ప్రయాణము, ముంపు తీవ్రత తగ్గుముఖం

- **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 20 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 – జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్–2 కాలనీలో నూతనంగా నిర్మించిన కల్వర్టును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాలనీలలో అకాల వర్షాలతో ముంపుకు గురవడాన్ని తగ్గిస్తూ సురక్షితమైన ప్రయాణం కోసం కాలువలలో రిటర్నింగ్ వాల్ నిర్మాణంతోపాటు కలవట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రజల రక్షణ సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని అన్నారు. రిటర్నింగ్ వాల్, కల్వర్టుల నిర్మాణంతో కుత్బుల్లాపూర్ ను మురుగునీరు రహిత నియోజకవర్గం వైపుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, కుంట వేణు, ఆటో బలరాం, నారాయణ, డీజే రమేష్, సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి, లక్ష్మణా చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిక్షపతి, వెంకన్న హిల్స్–2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జయం చారి, ఉపాధ్యక్షులు ఏ.ఎల్. నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, కోశాధికారి రాజేందర్, సభ్యులు శ్రీనివాస్, పిచ్చయ్య, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన్న, ఫణి, వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ప్రజాదర్బార్ కు వెళ్ళిన దివ్యాంగులు

- **పూజారి జితేంద్ర శర్మ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి,**
- **తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్**

**జవహర్ నగర్, మే, 20: (వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీ నుండిమంగళవారం వికలాంగుల నేస్తం ప్రతి నిధుల బృందంతో కలిసి సీఎం క్యాంప్ ఆఫీస్ వెళ్లడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డిని కలిసి గత నెల15న పాతబస్తీ శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయ పూజారిగా ఉన్న దివ్యాంగుడైన జితేందర్ శర్మను , ఉడత సంతోష్, గుప్తా జమాల్పూర్, నవీన్ కట్ల సందీప్, మరియు కొంతమంది వ్యక్తులు కుర్చీ నుంచి కిందకు పడేసి గాయపరిచారు. ఈ విషయంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కుషాయిగూడ ఏసీబీకి ఫోన్ చేసి దివ్యాంగుడైన జితేందర్ శర్మ సమస్యను పరిష్కరించి రిపోర్ట్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శ మొనార్ దుర్గాప్రసాద్, వికలాంగుల నేస్తం ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్, తెలంగాణ వికలాంగుల రాష్ట్ర సమితి గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి, ఉపాధ్యక్షుడు




పూరి గళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణి చొరవతో రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకం

- **సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారు వేములపతి దేవి**
- **చిన్నారెడ్డి, దివ్యలతో దేవి భేటీ**

**హైదరాబాద్, మే 20 (వార్తాప్రభ)** సీఎం ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య చొరవతో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశాలతో వేములపతి దేవికి రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకం ఉత్తర్వులు అందాయి. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన సీఎం ప్రజావాణికి వచ్చిన దేవి తన ఉద్యోగ నియామక ఉత్తర్వులను చిన్నారెడ్డి, దివ్య లకు చూపించి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లోని మహంకాళి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి. రవికుమార్ విధి నిర్వహణలో 2018 నవంబర్ 17న మృతి చెందారు. అయితే మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా గిద్దలూరు వాసి కావడంతో ఆరేళ్లుగా ఆంధ్ర – తెలంగాణ ప్రభుత్వాల మధ్య కారుణ్య నియామక అంశం తేలకుండా పోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీఎం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారభించడంతో సమస్యను వివరిస్తూ కొన్ని నెలల క్రితం మృతుడు భార్య దేవి పిటిషన్ ను ఇచ్చారు. ఈ విషయం అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. హైదరాబాద్ పోలీస్ శాఖలో ఉద్యోగి కావడంతో తెలంగాణ రాష్ట్రంలోనే మృతుడి భార్య దేవికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో హైదరాబాద్ కలెక్టర్ ఎ2/165, తేదీ 5–5–2025 ద్వారా నాంపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ



చేశారు. విధుల్లో చేరిన తర్వాత మంగళవారం ప్రజావాణికి వచ్చి చిన్నారెడ్డి, దివ్యలకు లబ్ధిదారు దేవి తన నియామక ఉత్తర్వులు చూపించారు. కారుణ్య నియామకం ద్వారా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ప్రజావాణి బృందానికి వేములపతి దేవి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధి చేయాలి

**సీపీఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు**



**వేములవాడ, మే 20 (వార్తాప్రభ)** కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధి చేయాలని నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ దేవస్థానం అభివృద్ధికి గత ప్రభుత్వం 100 కోట్లు ఇస్తామని చెప్పారని, గత ప్రభుత్వంలో దేవాలయ అభివృద్ధి జరగలేదని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయమై ఆలోచన చేయాలని సూచించారు. దేవస్థానంలో క్యూ లైన్ లలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, క్యూ లైన్ లలో యాత్రికులకు మంచినీటిని అందించే సిబ్బందిని నియమించాలని, కోడె టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేయాలని,గుడి చెరువులో పార్కింగ్ ప్లేస్ ను పూర్తి చేయాలని,లక్షలాది భక్తులు దేవస్థానం కు వస్తున్నా నిత్యాన్నదానం లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని,భద్రాచలంలో మాదిరిగా నిత్యాన్నదానం యాత్రికులకు ప్రతిరోజు ఇవ్వాలని,ఆదాయం వస్తున్నా అన్నదానం ప్రతి భక్తునికి పెట్టడంలో దేవస్థానం విఫలమౌతోందని మండి పడ్డారు. కొద్ది మందికే అన్న ప్రసాద టికెట్లు ఇస్తున్నారని, శివరాత్రి,సోమవారాలు,పండగ సందర్భాలలో వసతి గృహాలు సరిపోక,ప్రయివేటు లాడ్జి లలో ఉంటే వేలాది రూపాయలు దండుకుంటున్నారని, దేవస్థానం భక్తులకు సరిపోయేలా అదనంగా వసతి గృహాలు నిర్మించాలని,శివపురం,శంకరపురం వసతి గృహాలను రిపేర్ చేసి భక్తులకు అనుకూలంగా ఉండేలా చూడాలని,కనీస వసతులు భక్తులకు కల్పించాలని,బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి,రోడ్ల వెడల్పు చేయాలని,దేవస్థాన ఉద్యోగులను కాంట్రాక్టు బేసిక్ లో కాకుండా దేవాలయ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,నూతన స్టాఫ్ ను భక్తుల రద్దీకి అనుకూలంగా నియమించాలని,గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తానంటే కొంతమంది నాయకులు ఓర్వలేక అధికారులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని, దేశ ప్రధాని సైతం వచ్చి వేములవాడ రాజన్న ను దర్శించుకున్నారు తప్ప ఎలాంటి అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, దేవుడు–హిందూత్వం గురించి మాట్లాడే పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి.సంజయ్ వేములవాడ దేవస్థానానికి ఎలాంటి నిధులు కానీ,ప్రయత్నాలు కానీ చేయలేదని అన్నారు. ఇది అత్యంత సోచనీయయమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్ల దేవరాజు,కుమ్మరి. లక్ష్మణ్,ధూమ .లక్ష్మణ్,పండుగ. అంజయ్య,ె ఎంట. మల్లయ్య తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణ భగవాన్ దేవాలయానికి శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ మే 20 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 130 – సుభాష్ డివిజన్ పైప్ లైన్ రోడ్డు లో శ్రీ కృష్ణ ప్రణామి సేవా సమితీ ఆధ్వర్యంలో డాక్టర్ సదానంద్ జీ మహారాజ్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించనున్న "శ్రీకృష్ణ భగవాన్ దేవాలయానికి" బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడు... అది నిన్ను కాపాడుతుందని ప్రపంచానికి చాటిన దైవం శ్రీకృష్ణుడని, భగవద్గీత అనేది ఒక ఇతిహాసం మాత్రమే కాదని, మానవుని జీవన విధానానికి మార్గదర్శిక, భగవద్గీత పఠనం ద్వారా మనలోని చెడు ను తొలగించుకొని సన్మార్గం వైపు జీవన విధానం మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, మాధవ రెడ్డి, సుమేర్ సింగ్, దేవాలయ కమిటీ చైర్మన్ నరేష్ మిట్టల్, ఉపాధ్యక్షులు రాంనారాయణ జీ మిట్టల్, ప్రధాన కార్యదర్శి గణేష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్, కోశాధికారి చేతన్ శర్మ, ముఖ్య సలహాదారులు జోగి రామ్ జి అగర్వాల్, రాజీవ్ అగర్వాల్, సవర్మాల్ అగర్వాల్, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నహిల్స్-ప్రశాంత్ నగర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ మే 20 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లో నూతనంగా 85 లక్షల వ్యయంతో నిర్మించిన వెంకన్నహిల్స్–ప్రశాంత్ నగర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిదిగా 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి బ్రిడ్జ్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, వెంకన్న హిల్స్ ఫేస్–1/2 అధ్యక్షులు గొల్ల శ్రీను, జయం చారీ,పరమ కృష్ణ నాయుడు, ఎ. ఎల్. నాయుడు, సుభాష్,రాజేంద్రన్, మోహన్ రెడ్డి, నారాయణ రావు, శ్రీనివాస్,మురళి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లేశ్వర్ రావు, ఆంజనేయులు, కృష్ణ మూర్తి, ప్రసాద్ రావు,గణేష్ గౌడ్, పుల్లారెడ్డి, కొండల్ రావు,రామ్మోహన్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి,నార్లకాంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,పెద్దింటి సాయిలు,మహేష్, శ్రవణ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు మరియు 2000/- రూపాయల జరిమాన విధింపు



**కామారెడ్డి ,మే 20 (వార్తాప్రభ)** తేదీ 10.05. 2022 నాడు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన పసిముద్దీన్ అలియాస్ టిల్లు అనే వ్యక్తి వసీమా బేగం (మృతురాలు) తలపై ఇనుప రాడ్తో బలంగా పలు మార్లు కొట్టి హత్య చేశాడని ఆమె భర్త షేక్ కలీముల్లా తండ్రి హైదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషనులో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగినది. పరిశోధనలో భాగంగా వసిముద్దీన్ అలియాస్ టిల్లు (నిందితుడు) పిర్యాది ఇంటి గోడకు ఆనుకొని రేకుల షెడ్ నిర్మించాడు. ఈ విషయంపై పిర్యాది భార్య వాసీమా బేగం (మృతురాలు) పలు మార్లు నిందితుడుని షెడ్ను కొంత ప్రక్కకు వేసుకోవాలని కోరగా, నిందితుడు చాలా సార్లు ఆమెతో గొడవపడి, సమస్యను పెద్దమనుషుల సమక్షంలో చెప్పినా "నిన్ను చంపుతాను" అంటూ బెదిరించేవాడు. చివరికి తేదీ 10.05.2022 నాడు, మున్సిపల్ అధికారులు వచ్చి ఆ రేకుల షెడ్ను తొలగించారు. ఇది మనసులో పెట్టుకొని వాసీమా బేగంతన ఇంటి ముందు అరుగుపై కూర్చుని ఉండగా ఐరన్ రాడ్ తో ఆమె తలపై బలంగా పలు మార్లు కొట్టి హత్య చేసినాడు. ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిని అరెస్టు చేయడం తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ జిల్లా న్యాయమూర్తి సిహెచ్ విఆర్ఆర్ వర ప్రసాద్ ని%శీ%దితునికి జీవిత ఖైదు మరియు 2000 /– రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ టి.రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి ఎలారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, యస్ఐ గణేష్, ప్రస్తుత ఎలారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్లు రవీందర్ నాయక్, యస్ఐ మహేష్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వరు రెడ్డి, సిడిఓ సాయిలును జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# ఎడిటోరియల్

## జగన్‌తో మోడీ కటీఫ్.. తాజా డిబేట్ ఇదే!

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కు మధ్య ఉన్న అవినాభావ సంబంధాల గురించి తెలిసిందే. మోడీకి.. జగన్ దత్తపుత్రుడు .. అంటూ గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించిన విషయం గుర్తుండే ఉంటుంది. ఇలా.. గత ఐదేళ్ల కూడా.. మోడీతో ఎనలేని బంధాన్ని జగన్ పెనవేసుకున్నారు. ఆయన కోరిన రాజ్యసభ సీటును ఇచ్చారు. మోడీ కూడా.. జగన్ అడిగినన్ని అప్పులు ఇప్పించారు. ఇదిలావుంటే.. తాజాగా జగన్‌కు మోడీ దాదాపు కటీఫ్ చేసుకున్నారా? అనే చర్చ సాగుతోంది. దీనికి కారణం .. తాజాగా జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్ర దాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రపంచ దేశాల నుంచి మద్దతు లభించింది. ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్నఆపరేషన్ సిందూర్ అర్థం పట్టింది. ఈ క్రమంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న పాకిస్థాన్ వైఖరిని ప్రపంచ దేశాలకు వివరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అఖిలపక్ష పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలను వివిధ దేశాలకు పంపించేందుకు సిద్ధమైంది.ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలను ఎంపిక చేసి బృందాలను రెడీ చేశారు. ఈ బృందాల్లో బీజేపీని వ్యతిరేకించే పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ నుంచి, తమిళనాడు అధికార పార్టీ డీఎంకే నుంచి కూడా సభ్యులను ఎంపిక చేశారు. కానీ.. ఎటొచ్చీ.. వైసీపీ నుంచి కూడా ఒక్కరిని కూడా ఎంపిక చేయకపోవడంతో జగన్‌తో మోడీ ఇక, కటీఫ్ చెప్పేసినట్టేనా? అనే చర్చ సాగుతోంది. ఎందుకంటే.. ప్రస్తుతం ఎంపిక చేసిన కమిటీల వెనుక ప్రధాని మోడీనే ఉన్నారని వార్తలు వస్తున్నాయి.ఎందుకంటే.. పార్టీలతోనూ. ఆయా పార్టీల చీఫ్‌లతోనూ సంబంధం లేకుండా.. మోడీ తన కు అనుకూలంగా ఉండేవారిని ఎంపిక చేసుకుని ఈ బృందాల్లో నియమించారు. అలాంటి బృందాల్లో వైసీపీ నుంచి ఒక్కరు కూడా లేకపోవడంతో అనేక అనుమానాలకు దారి తీసింది. వైసీపీ కి ప్రస్తుతం లోక్ సభలో నలుగురు ఎంపీ లు, రాజ్యసభలో 8 మంది ఎంపీలు ఉన్నారు. మరి వీరిలో ఒక్కరికీ ప్రధాని మోడీ ప్రాధాన్యం ఇవ్వలేదంటే.. వైసీపీ అధినేత జగన్‌ను దాదాపు పక్కన పెట్టేసినట్టేకదా! అంటున్నారు టీడీపీ నాయకులు కూడా. ఇక, టీడీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, అమలాపురం ఎంపీ హరీష్ గంటి ఈ బృందాల్లో చోటు దక్కించుకున్నారు.

## ప్రతి ఇంటిపై హనుమాన్ జెండాలు ఎగురవేయాలి

**బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ పిలుపు**

**చెరుకుపల్లి మండలం మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 22 న గురువారం జరగనున్న హనుమజ్జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని దేవాలయాల్లో...అందరి ఇళ్ళపై హనుమాన్ జెండా ఎగురవేయాలని బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. హనుమజ్జయంతి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరగాలని దానికి హిందువులు ప్రత్యేక శ్రద్ధతో దేవాలయాల్లో ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని దేవాలయ బాధ్యుల సమావేశంలో జిల్లా దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ పరియోజన ప్రముఖ పడమట వెంకటేశ్వరరావు ఉల్లంగుంట సాంబశివరావు ఉల్లంగుంట రామకృష్ణ మందపాకల గురులక్ష్మి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఇంటి మీద హనుమద్వజం ఎగురవేయాలని సత్యనారాయణ పేర్కొన్నారు.

## దివ్యాంగునకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ బహూకరణ



**విజయవాడ పశ్చిమ, మే 20 : (వార్తా ప్రభ ప్రతినిధి )**ప్రమాదంలో కాలు కోల్పో యిన పైడి మల్లేశ్వరరావు అనే దివ్యాంగునికి ప్రముఖ వ్యాపారవేత్త ఎన్. వి. సాంబశివరావు ఆర్థిక సహాయంతో అబ్దుల్ కలాం విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. ఆయుబ్ ఖాన్ ఒక ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ ను అందజేశారు. వన్ టౌన్ లోని రాయల్ ఆప్టికల్స్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు తమ చేతనైన సాయం చేయాలనే లక్ష్యంతో వ్యాపారవేత్త సాంబశివరావును సంప్రదించగా ఆయన ఈ ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ ను అందజేశారని చెప్పారు. తమ అసోసియేషన్ పరంగా విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయుబ్ ఖాన్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త సాంబశివరావు మాట్లాడుతూ సమాజానికి తమ వంతు సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి వ్యక్తి ఉండాలని ఆకాంక్షించారు. తద్వారా దివ్యాంగులకు, అలాగే ఆపన్నులకు అవసరమైన సామాజిక సాయం అందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రబ్బాని అనే దివ్యాంగునికి రెండు చంక కర్రలను వ్యాపారవేత్త ఎన్. దుర్గాప్రసాద్ అందజేశారు.

## అద్భుతం అమ్మ

అమ్మ మాట తీయదనం
వెన్నెల్లా మెత్తదనం
ఆలకిస్తే మాత్రం
భవిత అగును పూలవనం
అమ్మ మనసు నవనీతం
చూడ ప్రేమ పూరితం
లోకమంతా విదితం
కుటుంబంలో వసంతం
అమ్మ ఉన్న నిండుదనం
గృహంలోన చక్కదనం
ఆమె ప్రేమ చిక్కదనం
మంచు రీతి చల్లదనం
అమ్మలోని గొప్పతనం
చాటాలోయ్!అనుదినం
ఆమె ఇంట మూలధనం



సృష్టిలోన ఘనం ఘనం

**గద్వాల సోమన్న**

,సెల్:9866414580

# వి ఎమ్ సి సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షం పడుతున్న వేళ రోడ్ల పైన నీటి నిల్వలు ఉండకుండా సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా యం జి రోడ్డు, బెంజ్ సర్కిల్, నిర్మల స్కూల్ రోడ్డు, పినమనేని పాలిక్ లేని రోడ్డు, జమ్మి చెట్టు సెంటర్, లోయల కాలేజ్ రోడ్డు, లతా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోడ్, కండ్రిక ప్రాంతాలన్ని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షం వల్ల రోడ్ల పైన నీటి నిలువలు ఉన్న ప్రదేశాలన్నీ పర్యటించి తక్షణమే రోడ్డుపైన నీటి నిలువలు లేకుండా అధికారుల చర్యలు తీసుకోవాలని, ఏమినిటీ సెక్రటరీలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటేషన్ సిబ్బంది వర్షపు నీరు ఉన్న రోడ్ల దగ్గర వెంటనే చర్యలు తీసుకోవాలని అవసరమైన వాహనాలన్నీ ఉపయోగించి నీటిని తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాలలో గ్రేటింగ్ తీయించి వర్షపునీటి పారుదల నిరంతరంగా వెళ్లేటట్టు చూసుకోవాలని అన్నారు. వర్షం పడుతున్న సమయంలో రోడ్లు పైన నీటి నిల్వలు ఎక్కడగా ఎక్కువ ఉంటాయో తెలుసుకోవటానికి తామే స్వయంగా నగరం మొత్తం పర్యటించి, అధికారులతో తాను గమనించిన ప్రతి ప్రాంతాన్ని అక్కడ నీటి నిల్వలు ఉన్నాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని సిబ్బంది వెంటనే అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకుంటూ నీటిని తొలగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు.కండ్రిక వద్ద నుండి 33 తూములు వరకు జరిగిన డీజిల్టింగ్ పనులను, డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ పరిశీలించి, ఔటఫాల్ డ్రైన్ లో ప్రవాహానికి ఎటువంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విఎమ్‌సి ఎస్టేట్ విభాగం సిబ్బందితో సమీక్ష సమావేశం

- ప్రజాహిత కట్టడాలు మరమ్మతులు పై దృష్టి సారించండి
- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాహిత కట్టడాలు మరమ్మతులు పై ప్రత్యేక దృష్టి సారించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బంది కి ఆదేశించారు. మంగళవారం ఉదయం సత్యనారాయణపురం లోగల సర్కిల్ 2 కార్యాలయంలో ఎస్టేట్ విభాగం, తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్టేట్ విభాగంలో గల విజయవాడ నగరపాలక సంస్థ ఆస్తులైన కర్మల భవనాలు, స్వర్గపురి, కమ్యూనిటీ హాల్లు, కళ్యాణ మండపాలన్ని ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని దానికనుగుణంగా ఎస్టేట్ సిబ్బంది ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో ప్రస్తుతం ఉన్న ఎస్టేట్ ఆస్తులలో ఎటువంటి మరమ్మతులు ఉన్నాయో ఒక నివేదికను తయారుచేసి, ఇంజనీరింగ్ సిబ్బంది ఆ మరమ్మతులన్నీ పూర్తి చేసి, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఎస్టేట్ విభాగం లో ఉన్న ఆస్తులు ఉండాలని అన్నారు. ఫైర్ సిబ్బంది ఎస్టేట్ విభాగంలో గల నగర పాలక సంస్థ ఆస్తులన్నీ అగ్ని ప్రమాదాలకు గురికాకుండా ఫైర్ సేఫ్టీ మేజర్స్ ఉన్నాయో లేదో పరిశీలించి ఒక నివేదికను సమర్పించడమే కాకుండా నగరపాలక సంస్థ ఆస్తులన్నీ పూర్తిస్థాయిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పరికరాలని అమర్చాలని అధికారులను ఆదేశించారు అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఇన్చార్జ మరియు జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, జోనల్ కమిషనర్ ప్రభుదాస్ సూపరిడెంట్ ఇంజనీర్ వర్క్స్ పి. సత్యనారాయణ, ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కెబిఎన్ కళాశాల్లో ఉచిత దంతవైద్య శిబిరం





**విజయవాడ పశ్చిమ, మే 20:(వార్తా ప్రభ ప్రతినిధి)**కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త నిర్వహణలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (గుంటూరు) సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు 500 మందికి ఉచితంగా దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. చిగుళ్ళ నుంచి రక్తం స్రావం జరగటం, పిప్పి పండ్లు, ప్రమాదాల కారణంగా విరిగిన పండ్లు తదితర సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి, విద్యార్థులకు మందులు ఇచ్చారు. తొలుత జరిగిన సమావేశంలో ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ దంత సమస్యలు కేవలం వృద్ధాప్యంలో వస్తాయనే భావన చాలామందిలో ఉందని, అది పూర్తిగా అపోహ అన్నారు. సమస్య తొలిదశలో అశ్రద్ధ చెయ్యటం వల్ల దంతాలు తీసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. దంతాల సమస్యలకు చిట్కా వైద్యం చెయ్యటం ఉత్తమం కాదన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ కొన్నిసార్లు దంత సమస్యలు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని, అవగాహనతో ప్రాథమిక దశలోనే సమస్యలు నివారించుకోవాలని సూచించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, పి.ఎల్.రమేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.పవన్, ఎన్.సాంబశివరావు, గౌతమిదేవి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర సదస్సులో ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు**




**ఇబ్రహీంపట్నం, మే 20(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర సదస్సు సోమవారం నాడు ఇబ్రహీంపట్నం లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్ ఐ లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలకు లోబడి డ్రైవింగ్ చేయాలని అధిక లోడ్ రవాణా చేయొద్దని తప్పనిసరిగా యూనిఫామ్ ఉపయోగించాలని డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని డ్రైవర్లకు సూచించారు. ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారని, చిన్న చిన్న తప్పుల వలన జీవితం నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని కోరారు.సిఐడి ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం అభినందనీయమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రీన్ టాక్స్, లేబర్ సెస్ , ట్రాఫిక్ నిబంధనల అతిక్రమణ పేరుతో అధిక జరిమానాలు వేయొద్దని, కిరాయిలు రాక రవాణా కుదేలవుతుందని పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోవడం వల్ల ఆ భారం రవాణా రంగంపై తీవ్రంగా ఉందని రమణా రంగంలో పనిచేస్తున్న వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు కార్డులు వెహికల్స్ కొనుక్కునేందుకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇచ్చే ప్రోత్సహించాలన్నారు. చాలామంది నిరుద్యోగ యువత తమ కాళ్ళ మీద జీవనోపాధి కోసం రవాణా రంగాన్ని ఎంచుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ వీరాంజనేయ మినీ ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఉపాధ్యక్షులు చీర్ర నాగరాజు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం మహేష్ , శ్రీ వీరాంజనేయ మినీ ట్రక్ ఆటో వర్కర్స్ సిఐటియు ప్రెసిడెంట్ నడకుదిటి సురేష్ వర్మ, నాయకులు రాము శివ , తిరువూరు ప్రకాష్ , రాజమండ్రి వెంకటేశ్వరరావు , పెనుగంచిపోలు అశోక్ , నందిగామ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులు పిల్లల మధ్యలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు.

**కైకలూరు మే 20 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,కైకలూరు లో ఎన్టీఆర్ ఏజెన్సీ అధినేత పాలేపు మహేష్ మరియు కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, యన్.టి.ఆర్ యువసేన అధ్యక్షులు వీరాబత్తిన సుధ అధ్వర్యంలో సినిమా హీరో నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా పారిశుధ్య కార్మికులు పిల్లలు మధ్య,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,తామరకొల్లు నీటి సంఘం అధ్యక్షులు గంగుల ఏసురాజు,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ, నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు ఈదా వెంకటస్వామి,పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు పడమట వాసు,వరహాపట్నం గ్రామ టిడిపి అధ్యక్షులు పళ్ళెం తాతారావు,కూర్మ నవీన్,ఆటపాక గ్రామ టిడిపి అధ్యక్షులు రాయినూతల సునీల్,మైనారిటీ నాయకులు రసూల్ ఖాన్,నంగెడ్డ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరి ను పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ఎమ్మెల్యే సుజనా చౌదరి ను మాజీ ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను, మంగళవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన సుజనా చౌదరి కు వైద్యులు సర్జరీ చేసి విశ్రాంతి తీసుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శించేందుకు వస్తున్నారు.విషయం తెలుసుకున్న సామినేని ఉదయభాను, జనసేన నేత బాడిత శంకర్ తో కలిసి హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పరామర్శించారు. సుజనా ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఉదయభాను ఆకాంక్షించారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల ను అభినందించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మే 20 వార్తా ప్రభ ప్రతినిధి** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చుకుంటుంటారు. అటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులందరికీ నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి లు అభినందించారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఇంద్రకేలాద్రి పై హనుమజ్జయంతికి ప్రత్యేక ఏర్పాట్లు



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఈ నెల 22 న జరగనున్న హనుమజ్జయంతి వేడుకలకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. మే 22న (రేపు) హనుమజ్జయంతి ప్రత్యేక పూజలు జరగనున్న దరిమిలాఇంద్రకీలాద్రి క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి హనుమజ్జయంతి సందర్భంగా మే 22న ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ తెలిపారు.ఉదయం 6 గంటల నుండి – అమ్మవారి ఆలయప్రాంగణంలో గల శ్రీ ఆంజనేయస్వామి, ఘాట్ రోడ్ లో గల ఆంజనేయస్వామి,పాత మెట్లు మార్గంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకములు, నాగవల్లీ దళార్చన తదితర కార్యక్రమములు నిర్వహించనున్నామని ఏ ఓ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## లింగ వివక్షపై బాలికలకు అవగాహన



**ఇబ్రహీంపట్నం, మే 20(వార్తా ప్రభ ప్రతినిధి):**కిశోర వికాసం 2.0లో భాగంగ 11 సంవత్సరం నుండి 18 సంవత్సరాలు బాలికలకు వేసవి తరగతులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో బాలికలకు లింగ వివక్షతపై అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలను చదువు దూరం చేస్తూ వారిని సమాజంలో చులకన భావంగా చూడడం తగదని, నేటి ఆధునిక యుగంలో బాలికలు కూడా మగవారితో పాటు ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని తెలిపారు. లింగ వివక్ష మరియు అసమానతలు వల్ల కలిగే అనర్థాలు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిదిప్పి పుష్పలత,సూపర్ వైజర్ మాధవి, యమ్. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్‌లో నియోజవర్గ అభివృద్ధి కోసం త్వరలో సీఎం చంద్రబాబు కలవనున్నాము

● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ● సెంట్రల్ నియోజకవర్గంలో మినీ మహానాడు ● ముఖ్యఅతిథి గా పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్ ● పలు తీర్మానాలు ఆమోదం ● నూతన కార్యవర్గానికి అభినందనలు ● ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా, పార్టీ శ్రేణులు





**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు మహానాడు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి సీఎం చంద్రబాబునాయుడు కలవనున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం సింగ్ నగర్ లోని షాదీఖానాలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సెంట్రల్ నియోజకవర్గం లో డివిజన్ ఇన్చార్జ్లు, అనుబంధ సంఘ నాయకుల పేర్లు ప్రకటించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపి కేశినేని శివనాథ్ ఆ తీర్మానాలకు ఆమోదం తెలపటంతో పాటు,సెంట్రల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జ్లు, ప్రధానకార్యదర్శులు,అనుబంధ సంఘాల నాయకులకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యే బొండా ఉమా నేతృత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో అంతకు మించిన అభివృద్ధి జరగబోతుందన్నారు. సింగ్ నగర్ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు మరో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే బొండా తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గుణదల దగ్గర ఉలవచారు వంతెన దగ్గర ఆగిపోయిన 1 నెంబర్ ఆర్వోయుబి, డాన్ బోస్కో స్కూల్ దగ్గర 316 నెంబర్ ఆర్.వో.బి పనులకి సంబంధించి రైల్వే బోర్డ్ అనుమతి సాధించినట్లు తెలిపారు. ఈ విషయాలపై ఈ సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడి పనులు వేగవంతం చేసేందుకు మహానాడు తర్వాత కలవనున్నట్లు తెలిపారు. టిడిపి పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందన్నారు. ప్రజల సంక్షేమం ఓ వైపు..మరోవైపు రాష్ట్ర అభివృద్ధి తో తనదైన ముద్ర వేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే నియోజకవర్గంలోనూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు కష్టపడి పనిచేసి సెంట్రల్ నియోజకవర్గాన్ని టిడిపికి కంచుకోటగా చేయాలన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో జరిగే నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు లో ముందుగా సెంట్రల్ నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు హాజరుకావటం సంతోషంగా వుందన్నారు.. ప్రతిపక్షంలో వున్న సమయంలో ప్రజల సమస్యలపై పోరాటం చేస్తే....అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## జూలై 9న జాతీయ సమ్మె ను జయప్రదం చేయండి

*సిఐటియు మండల కార్యదర్శి, యం మహేష్*



**ఇబ్రహీంపట్నం మే 20(వార్తా ప్రభ ప్రతినిధి):**లేబర్ కోడ్స్ రద్దు - కాంట్రాక్ట్ , స్కీం వర్కర్స్ పర్మినెంట్ - ముఠా, ఆటో , హాకర్స్, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు కై కొండపల్లి ఐడిఏ. వర్షం సైతం లెక్కచేయకుండా లేబర్ కోడ్స్ రద్దు కై నిరసన వ్యక్తం చేస్తున్నా కార్మికులు. కొండపల్లి హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమాలను ఉద్దేశించి సిఐటీయు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూలి కార్మిక హక్కులు కాలరాస్తున్న లేబర్ కోడ్స్ రద్దు చేయాలని , కాంట్రాక్ట్ కార్మికులను , స్కీమ్ వర్కర్స్ ను పర్మిట్ చేయాలని , ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ - ప్రైవేటీకరణ ఆపాలని , ఆటో , ముఠా , బిల్డింగ్, హాకర్స్ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , విద్యుత్ సంస్థల ప్రైవేటు ఆపాలని, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే జాతీయ సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ కొండపల్లి హెచ్ పీ గ్యాస్ ప్లాంట్ వద్ద నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండపల్లి హెచ్ పి గ్యాస్ ప్లాంట్ కార్మికులు గోపి, ప్రసాద్, ఏరియా రాజు, స్వామి, గాంధీ , బాబు నాయక్,రమేష్, రాజేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారులి

## ఒలింపిక్ పతకం సాధనే లక్ష్యం కావాలి

- వోల్గా ఆర్చరీ అకాడమీకి పీ4 స్ఫూర్తితో క్రీడా పరికరాలు
- మార్గదర్శిగా అమరావతి బోటింగ్ క్లబ్
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 20 (వార్తాప్రభ)** విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అందించి.. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించి.. నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, పీ 4 విధానం స్ఫూర్తితో క్రీడా పరికరాలను అందించేందుకు ముందుకొచ్చిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో వోల్గా ఆర్చరీ అకాడమీకి రూ. 1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని.. వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే ఒలింపిక్‌తో పాటు వివిధ అంతర్జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించే సత్తా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వోల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని.. ఈ నేపథ్యంలో బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, వోల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ సభ్యులు బీవీ రమణ, జిల్లా ట్రెజరర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా మేముంటాం

మహానాడులో టిడిపి నాయకులు.
పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి.



**కైకలూరు మే 20 (వార్తా ప్రభ)** మంగళవారం సీతారామ ఫంక్షన్ హాల్ లో మినీ మహానాడు కైకలూరు నియోజకవర్గ కో, కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మేంటే పార్థసారథి పాల్గొనగా కైకలూరు నియోజకవర్గంలోని కార్యకర్తలు ఈ మినీ మహానాడు సమావేశంలో పాల్గొని పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రోడ్లు,విద్యుత్ సాగునీరు,పెన్షన్లు పెన్షన్ల పెంపుదల,విద్యార్థులకు స్కాలర్షిప్లు,సూపర్ సిక్స్ వంటి సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రజల కోసం ప్రజలకు ఇచ్చిన మాట కోసం అమలు చేస్తున్నారని, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టాలను ముఖ్యమంత్రికు వివరించి మహానాడులో తీర్మానాలు చేయాలని తెలిపారు. చిన్న సన్నకారు రైతులు ఈ భూ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఆక్వా రైతులకు సబ్సిడీ అమలు చేయాలని ఉచితంగ కరెంటు ట్రాన్స్ఫారంలు మంజూరు చేయాలని తెలిపారు.కైకలూరు మినీ మహానాడు అనంతరం కడప కేంద్రంగా మహానాడు నిర్వహించడం జరుగుతుందని దానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని తెలిపారు రాష్ట్రం అంటే అభివృద్ధి చంద్రబాబునాయుడు అంటే సంక్షేమమని తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని తెలిపారు తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తించి నామినేట్ పదవులు ఇవ్వాలని తీర్మానం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్సీ, కమ్మిలు విట్టల్ రావు, రాష్ట్ర చేపల సంఘం అధ్యక్షుడు తాడినాడు బాబు, కొడాలి వినోదు, పోలవరపు లక్ష్మిరాణి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పి.జె మాల్యాద్రి, మాజీ జెడ్పిటిసి, బి విజయలక్ష్మి, మండల అధ్యక్షులు త్రినాధరాజు, జోగిరాజు, పూలరాజి ,చిట్టిబాబు, యేసురాజు, కే నాగేంద్రబాబు, పళ్లెం ఏడు కొండలు, రాధాకృష్ణ, వీరబత్తిన సుధా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రవీంద్ర బాబు మరణం తీరని లోటు

నివాళులు అర్పించిన ఎ.పి.ఎం.పి.ఎ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్



**చేజర్ల మే 20 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలో ఓ ప్రముఖ దినపత్రికలో పని చేస్తున్న తోట రవీంద్ర బాబు (జర్నలిస్టు) అనారోగ్య కారణాల వల్ల సోమవారం సాయంత్రం చనిపోవడం జరిగినది.కొంత కాలంగా అనారోగ్య కారణాలు తనను వెంటాడాయని తరచూ ఆసుపత్రికి వెళ్లి వస్తూ ఉంటాడని తోటి జర్నలిస్టులు తెలిపారు.చనిపోయిన విషయం తెలుసుకున్న పలు జిల్లా మరియు మండల జర్నలిస్టులు ప్రత్యక్షంగా అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా నివాళులు అర్పించారు.అలాగే మంగళవారం ఆయన భౌతికకాయానికి ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఎ.పి.ఎం.పి.ఎ) నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్ చేజర్ల మండల జర్నలిస్టులు కామంచి హజరత్ బొగ్గల తిరుపతి రెడ్డి తదితర పాత్రికేయులు అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు.

## సుజనా చౌదరి ను పరామర్శించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న

**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) టీడీపీ సీనియర్ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ లు పరామర్శించారు. లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు.హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) టీడీపీ సీనియర్ నేత యలమంచిలి శ్రీనివాస్ పరామర్శించారు. సుజనా ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.



## చట్టాన్ని ఉల్లంఘిస్తే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

- ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేయాలి
- క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 20 (వార్తాప్రభ)** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-పీఎన్‌డీటీ) చట్టాన్ని ఉల్లంఘిస్తే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని.. సమన్వయ శాఖల అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ-సరోగసీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్ హాజరైన సమావేశంలో కమిటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించిన తొమ్మిది దరఖాస్తులను, మూడు రెన్యువల్ దరఖాస్తులను, నాలుగు క్యాన్సిలేషన్ దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది. అదేవిధంగా ఏఆర్‌టీ లెవెల్-1 కేటగిరీకి సంబంధించిన రెండు దరఖాస్తులు, ఏఆర్‌టీ లెవెల్-2 కేటగిరీకి సంబంధించిన రెండు దరఖాస్తులతో పాటు సరోగసీ క్లినిక్‌కు సంబంధించి ఒక దరఖాస్తుకు కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, రెన్యువల్‌కు, మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే కమిటీకి నివేదించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మి, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరిని పరామర్శించిన పశ్చిమ బీజేపీ, టీడీపీ నేతలు



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరిని పశ్చిమ నియోజకవర్గం లోని బీజేపీ , టీడీపీ నేతలు పలువురు ప్రముఖులు పరామర్శిస్తున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. పశ్చిమ నియోజకవర్గం లోని బీజేపీ, టీడీపీ నేతలు మంగళవారం హైదరాబాదులోని వారి నివాసంలో సుజనా చౌదరి ను కలిసి పరామర్శించారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకొని ప్రజాసేవకు పునరంకితం కావాలని వారు ఆకాంక్షించారు. బీజేపీ సీనియర్ నాయకులు పోతిన భేసు కంటేశ్వరుడు, దుర్భేసుల హుస్సేన్, పరిమి మల్లేశ్వరరావు, రమేష్, బైపిళ్ళ చందు, దుర్భేసులమీరావలి, చుంచు శ్రీధర్, తదితరులు పరామర్శించారు.

## కూటమి ప్రభుత్వం ప్రతిదానికి హింస మార్గం ద్వారానే సమాధానం ఇస్తుంది.

వైసీపీ గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరువూరు మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని దక్కించుకోవడానికి బలం లేకపోయినా టిడిపి కూటమి కుట్రలు చేస్తుందని గుంటూరు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు పోతిన వెంకట మహేష్ ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.వైఎస్ఆర్ సీపీకి 17 మంది కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీకి 3 కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారని అలాంటి పరిస్థితుల్లో తిరువూరు మున్సిపల్ చైర్మన్ పదవి కోసం కుయుక్తులు పన్నుతున్నారని పోతిన ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని తెలుగుదేశం పార్టీ ఖూనీ చేస్తుంది ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి వైఎస్ఆర్సిపి పోరాటం చేయాల్సివస్తుందన్నారు.కౌన్సిలర్లకు రక్షణ కల్పించమంటే పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులకి క్రిమినల్స్ కి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ పై ఎమ్మెల్సీ అరుణ్ పై స్థానిక ఇన్చార్జ్ స్వామి దాసు పై దాడి చేసి కారు అద్దాలను పగలగొట్టి కారుని తిరగవేసే ప్రయత్నం తెలుగుదేశం గుండాలు చేయగా అందుకు పోలీసు వారు సహకరించారని పోతిన దుయ్యబట్టారు.

## ఎయిడ్స్ పై అవగాహన కు వీధి నాటిక



**ఇబ్రహీంపట్నం, మే 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ సెంటర్ లో మంగళవారం హెచ్ఐవీ/ ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ వీధి నాటిక ప్రదర్శించారు. కళాభారతి ప్రసాద్ బాబు కళా బృందం ఈ వీధి నాటికను ప్రదర్శించింది. హెచ్ఐవీ/ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? హెచ్ఐవీ/ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్నచూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలి? హెచ్ఐవీ/ ఎయిడ్స్, టీబీ వ్యాధి, సుఖ వ్యాధులు - చికిత్స గురించి, కండోమ్ ఉపయోగం, హెచ్ఐవీ/ ఎయిడ్స్ యాక్ట్ - 2017 గురించి కళా బృందం చక్కగా అవగాహన కల్పించింది. కార్యక్రమంలో స్నేహ - పీయూ ప్రాజెక్టు మేనేజర్ కె.రవి శంకర్, సిబ్బంది, ఏఆర్ హెచ్ఈడీఎస్ - పీయూ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర సైనికులకు అండగా మేమున్నాం తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే కామినేని.







**కైకలూరు మే 20 (వార్తా ప్రభ)** ఈరోజు ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిర్దేశించి కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ సరిహద్దుల్లో దేశ ప్రజలందరి కోసం తన ప్రాణాలను ప్రాణంగా పెట్టి దేశ ప్రజలందరినీ కాపాడుతున్న వీర సైనికులు అందరికీ అండగా మేమున్నాం అని, దేశ ప్రజల భద్రత, రక్షణ లో భాగంగా భారతదేశ సరిహద్దుల్లో దేశ ప్రజల కోసం ప్రతి నిత్యం గస్తీకాస్తు భారతదేశ ప్రజలను కాపాడుతున్న వీర జవానులకు దేశంలోనే ప్రజలంతా అండగా ఉన్నారని డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు మంగళవారం ఆపరేషన్ సింధూర్ మేము భారత్ సాయిధ బలగాలకు అండగా ఉంటాం అంటూ కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్దనుండి మార్కెట్ యార్డ్ వరకు జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత్ పాకిస్తాన్ల యుద్ధం దక్షిణ భారతదేశానికి అంత ప్రమాదం జరగకపోయినా ఉత్తర భారత దేశంలోని యుద్ధ వాతావరణం తెలుస్తుందని ఆయన అన్నారు ఈరోజు మనం క్షేమంగా ఉన్నాము అంటే దీనికి కారణం సరిహద్దులో మన దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించే వీరజవానులని తెలియజేశారు. ప్రతి ఒక్కరు భారత దేశ సమగ్రతను కాపాడే విధంగా కలసిమెలసి ఉండాలని ఆయన కోరారు. అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి చంపివేయటం దారుణమని ఆయన అన్నారు. మన కోసం మన దేశ భద్రత కోసం తమ కుటుంబాలను బిడ్డలను వదులుకొని ప్రాణాలకు లెక్కచేయకుండ దేశ రక్షణను, ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని వీరికి అండగ మనమందరం ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏకూటమీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో అంబరాన్ని అంటిన మినీ మహానాడు మహోత్సవం.



**జగ్గయ్యపేట మే 20 (వార్తప్రభ )**స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో చిలకలు రోడ్డులో గల శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పతాకావిష్కరణ చేసి అన్న నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం ఆపరేషన్ సింధూరులో అమరులైన వీర జవాన్ మురళి నాయక్ నకు మరియు పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన దేశ పౌరులకు నివాళులు మరియు గత సంవత్సర కాలంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి అమరులైన కార్యకర్తలకు కూడా నివాళు లర్పించారు. అనంతరం నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ, పట్టణ, వార్డు, మండల అధ్యక్షులచే ప్రమాణ స్వీకారం చేయించినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య అంశాలను అభివృద్ధి, సంక్షేమంపై వక్తలందరూ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ , ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, పార్టీ పరిశీలకులు దొంతు చిన్న నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయుచు తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించబడినది. సదరు తీర్మానాలను జిల్లా పార్టీ ద్వారా రాష్ట్ర పార్టీ మహానాడుకు ప్రతిపాదించి ఆమోదం కొరకు పంపడమైనది. ఈ మహానాడు సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం జన్మదినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు మరియు అనుబంధ సంఘాల నాయకులకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలంపల్లి ఎత్తిపోతల పథకం, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నెలకొన్న సమస్యలు పరిష్కారానికి రెండు నెలల్లో బడ్జెట్ రిలీజ్ అవుతుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలకి డిపిఆర్ సిద్ధం అయింది త్వరలోనే ప్రభుత్వ కళాశాల జగ్గయ్యపేటకు రానుందని తెలిపారు. జగ్గయ్యపేటలో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయి ఇంకా యువతకి ఉపాధి కల్పించడానికి రెండువేల ఎకరాలు సర్వే జరిగిందని జగ్గయ్యపేట, నందిగామలో ఇండస్ట్రియల్ క్లస్టర్ రాబోతుంని. రాజధాని అమరావతికి దగ్గర్లోనే నందిగామ, జగ్గయ్యపేట ఉండటం వలన అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందనీ అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుజాతి ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణకు, పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే ధృఢ సంకల్పంతో టీడీపీని స్థాపించారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలకు పునాది వేసింది అన్న ఎన్టీఆర్ ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పార్టీ పటిష్టం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఆలోచిస్తుంటే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకోవాలా అనే ఆలోచనతోనే పరిపాలన కొనసాగించాడన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన మద్యం కుంభకోణమే ఇందుకు ప్రధాన నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఇసుక, మద్యం పాలసీ దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. జె బ్రాండ్ మద్యంతో నాసిరకం మద్యాన్ని అంటగట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. సిట్ విచారణలో మద్యం కుంభకోణం వాస్తవాలు వెలుగుచూస్తున్నాయని ఇది రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలిసిన నగ్నసత్యం అన్నారు. దీనికి కూడా జగన్మోహన్ రెడ్డి రాజకీయ రంగు పులుముతున్నారని విమర్శించారు. ప్రజావేదిక కూల్చివేత నుంచి జగన్ విధ్వంసం ఆరంభమైందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అక్రమాలను ఎటువంటి పరిస్థితుల్లో సహించదన్నారు. నీతి, నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరైన మంత్రి నారా లోకేష్ తాత ఎన్టీఆర్, తండ్రి సీఎం చంద్రబాబు నాయుడు లక్షణాలను పుణికి పుచ్చుకొని అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 2029లో కూడా పార్టీ గెలుపే లక్ష్యంగా అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లు రద్దు చేయాలి.



**జగ్గయ్యపేటమే 20 (వార్తప్రభ)** కార్మికులకు శాపంగా మారిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి కమల సెంటర్ మీదుగా బలుసుపాడు రోడ్డు నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు దేశ వ్యాప్త పిలుపులో భాగంగా మండల సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవ అధ్యక్షురాలు సోమోజు నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దొడ్డి దోవన ఈ లేబర్ కోడ్ లు రూపకల్పన చేసి ప్రవేశపెట్టిందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన విధానాల్లో భాగంగానే కోడ్ లు తీసుకువచ్చారని తెలిపారు. వారి దోపిడీ యధేచ్చగా కొనసాగించి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఈ లేబర్ కోడ్ లు ఉపయోగపడతాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు కనుమరుగవుతాయన్నారు. పనిగంటలు పెరుగుదల, కట్టు బానిసలుగా మారతారని, బానిసత్వం పెరిగిద్దన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కనుమరుగవుతాయన్నారు. కార్మికుల జీతభత్యాలు కూడా కూనరిల్లుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల తొలగింపు తీవ్రతరం అవుతుందని, ప్రశ్నిస్తే, సమ్మె చేస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం, బడా కార్పొరేట్ కంపెనీలు విషయాన్ని కూడా గమనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమల్లో తయారయ్యే వస్తువులు కార్మికులు కూడా కొనలేని, కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఈ అంశాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. పారిశ్రామిక వస్తువులను కొనలేని పరిస్థితుల్లో పరిశ్రమల సంక్షోభంలో పడతాయని, దేశ ఆర్థిక పరిస్థితి కూడా దిగజారిద్దని సూచించారు. అందుకే లేబర్ కోడ్ లను రద్దుచేసి, తిరిగి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జూలై 9 సమ్మెకి సన్నద్ధం కావాలని, ఇప్పటినుంచే సమ్మె నోటీసులు అందజేయాలని కార్మికులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, సిఐటియు నాయకులు రావెళ్ల నాగశేషు, కోట రవికుమార్, దంతాల నరేంద్ర, వి వి రాంప్రసాద్, మున్సిపల్ వర్కర్ల యూనియన్ నాయకులు పారా ఎలకమ్మ, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడి వర్కర్లు, పంచాయతీ వర్కర్లు, ప్రభుత్వ హాస్పిటల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల దాడులు,దౌర్జన్యాలు తగ్గలేదు

**మెజార్టీ వున్న పార్టీకే చైర్మన్ పీఠం దక్కుతుంది తిరువూరు ఘటన పై స్పందించిన ఎంపి కేశినేని చిన్ని**



**జగ్గయ్య పేట మే 20 (వార్తప్రభ )** తిరువూరు లో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిష్పక్షపాతం జరగాలి. అధికారంలో వున్న తమపై ఇంకా వైసిపి నాయకుల దాడులు, దౌర్జన్యాలు తగ్గలేదంటూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్ తిరువూరు ఘటన పై మీడియాతో మాట్లాడారు. తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికను అడ్డుకునేందుకు విజయవాడ నుంచి రౌడీమూకలతో బయలుదేరిన విజయవాడకి చెందిన వైసిపి గుండాను ఎ.కొండూరు మండలం రేపూడి ప్రాంతం దగ్గర తెలుగుదేశంపార్టీ నాయకులు అడ్డుకుని పోలీసులకు అప్పగించటం జరిగిందన్నారు. తాము ఎక్కడ కౌన్సిలర్లు అడ్డుకోలేదన్నారు. క్యాంప్ రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ఎన్నికలు సజావుగా జరగాలన్నదే తమ కోరిక అంటూ ప్రశాంత వాతావరణంలో తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగుతాయన్నారు. మెజార్టీ ఎక్కువ ఏ పార్టీ వుంటే ఆ పార్టీ చైర్మన్ పీఠం దక్కించుకుంటుందన్నారు. వైసిపి కి బలం వుంటే ఎందుకు క్యాంప్ రాజకీయాలు నడిపారో సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**రాజన్న సిరిసిల్ల, మే 20 (వార్తప్రభ ):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం గీత నగర్ లోని ప్రభుత్వ పాఠశాల నందు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల వేసవి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పిల్లలు గణితం, ఏఐ టూల్స్ లో వెనుక పడకుండా వినూత్న పద్ధతులలో వారికి అర్థమయ్యేలా బోధన సాగించాలని అన్నారు. నూతన బోధన పద్ధతులు, పిల్లలకు బోధించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు ఫాలో అప్ చేయాలని అన్నారు. పిల్లల గణిత పరిజ్ఞానం పై అధిక దృష్టి సారించాలని, వెనుకబడిన విద్యార్థుల పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని అన్నారు. పిల్లలతో గణితం లోని వివిధ కాన్సెప్ట్ ల పై ఎక్కువ ప్రశ్నలు అభ్యాసన చేయించాలని, వివిధ సమస్యలను ఎలా సాల్వ్ చేయాలో విద్యార్థులు స్వయంగా ప్రయత్నించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ విద్యార్థులు ఇంటర్లో అధికంగా వైఫల్యం చెందుతున్నారని, విషయ పరిజ్ఞానంలో ముందస్తు నుంచి విద్యార్థులను బలోపేతం చేస్తే వైఫల్యాలను నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. హిస్టరీ, సివిక్స్, రాజ్యాంగం లో ముఖ్యమైన ఆర్టికల్స్, జియోగ్రఫి, ఎక్నామిక్స్ సబ్జెక్టులో ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు పాటించాల్సిన బోధన పద్ధతుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు.

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా జగ్గయ్యపేట డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం - ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విలియం పేటలోని డంపింగ్ యార్డ్ సందర్శించిన ఎంపి కేశినేని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



**జగ్గయ్యపేట మే 20 (వార్తప్రభ)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రాష్ట్రానికి క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తయారు చేసేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని విలియం పేట పద్మావతి నగర్ మధ్య వున్న డంపింగ్ యార్డ్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో పాటు స్థానిక నాయకులతో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మంగళవారం సందర్శించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్త కాల్చటం వల్ల పొగ, దుర్వాసన కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపి కేశినేని శివనాథ్ దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ప్రజల సమస్యలపై పరిష్కారం పైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా క్లీన్ అండ్ గ్రీన్ సిటీ పైలట్ ప్రాజెక్ట్ గా జగ్గయ్య పేటను ఎంచుకున్నట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా సి.ఎస్.ఆర్.ఫండ్స్ ద్వారా రెండు మూడు నెలల్లో డంపింగ్ యార్డ్ లో ఆధునాతన మిషన్ల ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ కి వచ్చే చెత్తను రీసైక్లింగ్ చేయిస్తామని అప్పుడు ఈ పొగ, దుర్వాసన సమస్య వుండదన్నారు. ఈ సమస్య మూడు నెలల్లో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమీషనర్ ఎం.రామ్మోహన్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మీ, గొట్టే నాగరాజు, వెదులాపురం సైదేశ్వరరావు, జోజి లతో పాటు ఇతర నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏసీఏ శిక్షణ శిబిరానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తాను - ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని

**బాయ్స్ హైస్కూల్ లో గ్రౌండ్ గ్రాస్ కటింగ్ మిషన్ ప్రారంభం**

**సరదా కాసేపు క్రికెట్ ఆడిన ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**




**జగ్గయ్య పేట మే 20 (వార్తప్రభ)**రాష్ట్రంలో క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు, ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో విధాలుగా సహకరిస్తున్నారు. ఆ స్ఫూర్తి తో యువత క్రీడాల్లో ప్రోత్సహించేందుకు కేశినేని పౌండేషన్ ద్వారా మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ మైదానంలోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ శిక్షణ శిబిరాన్ని ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సంరద్బంగా గ్రౌండ్ లో గ్రాస్ కటింగ్ చేసేందుకు కొనుగోలు చేసిన లెటెస్ట్ గ్రాస్ కటింగ్ మిషన్ ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో మాట్లాడి వారికి కావాల్సిన సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన మౌలిక వసతులు తప్పకుండా కల్పిస్తానని ఎంపి కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ బ్యాట్ చేతబట్టి కాసేపు సరదా గా నెట్ లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమీషనర్ ఎం.రామ్మోహన్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మీ, గొట్టే నాగరాజు, వెదులాపురం సైదేశ్వరరావు, జోజి లతో పాటు ఇతర నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మళ్ళీ కెసిఆర్ రావాలి - తెలంగాణకు పూర్వ వైభవం రావాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట మే 20 (వార్తప్రభ)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హరీష్ రావుకు దప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హరీష్ రావుకు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హరీష్ రావు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా మంచిగా కాలం కావాలని, మంచి పంటలు పండాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు, మన తెలంగాణకు పూర్వవైభవం రావాలని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని హరీష్ రావు అన్నారు. కెసిఆర్ హాయాంలో రైతుబంధు పైసలు వెంటనే వేసే వాడని ఈ కాంగ్రెస్ పాలనలో అంతా సగం సగం రైతు బంధు పడుతుందని రైతులు ఆవేదనకు గురి కావడం జరుగుతుందని చెప్పారు. ఈ టైంలో రైతులకు అందించాల్సిన పచ్చి రొట్టె ఎరువులు జనుము, జీలుగ విత్తనాలు ఇంత వరకు దిక్కు లేవని, గత బీఆర్ఎస్ కెసిఆర్ పాలనలో రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడమే కాకుండా దుక్కి దున్నే సమయానికి రైతు బంధు వేయడం జరిగిందని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ వానకాలం రైతుబంధుకు రామ్ రామ్ చెప్పి యాసంగి రైతు బంధు సగం సగం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఎద్దేవా చేశారు..

## చత్రపతి శివాజీ మహారాజు విగ్రహ ఏర్పాటు చారిత్రాత్మకం ఎంపీ కేశినేని చిన్ని

**పనులు పరిశీలించిన ఎంపీ కేశినేని చిన్ని , ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**



**జగ్గయ్యపేటలో మే 20 (వార్తప్రభ)** చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఏర్పాటు చారిత్రాత్మకం అని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు. ఎంపీ కేశినేని శివప్రసాద్ చిన్ని, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, చైర్మన్ రాఘవేంద్ర లు పరిశీలించారు. మంగళవారం విజయవాడ రోడ్లో దుర్గాపురం, తొర్ర గుంట పాలెం శివాజీ మహారాజ్ సర్కిల్ వద్ద నిర్మాణంలో ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహ కోట నిర్మాణ పనులు ఎంపీ కేసినేని చిన్ని ఎమ్మెల్యే తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలు పరిశీలించారు. కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, నోముల రఘు, సంక భాస్కర్, అల్లి రవి చంద్ లను చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహం, కోటకు సంబంధించిన వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేసినేని చిన్ని మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం పట్టణంలో ఏర్పాటు నిర్వహణ పనులు చురుగ్గా సాగుతూ ఉండటం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పబ్బతి సత్యనారాయణ, మల్లెంపాటి సురేష్ , మోహన్ రావు,మున్సిపల్ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## సుజనా చౌదరిని పరామర్శించిన 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య , పశ్చిమ టిడిపి నేతలు



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ను పశ్చిమ నియోజకవర్గం లోని టీడీపీ నేతలు 40 వ డివిజన్ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య మంగళవారం పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్నారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేతలతో 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో పరామర్శించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. టీడీపీ నేతలు మన్యం నారాయణ, సుదిన గుంట శ్రీనివాసరావు, యాదవ రవి, ఆదినారాయణ తదితరులు పరామర్శించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ వీరకుమారి ల పెళ్లిరోజు వేడుకలు.



**కైకలూరు మే 20 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు వీర కుమారి ల వివాహ వార్షికోత్సవన్ని పురస్కరించుకుని వారి స్వగృహం నందు డిఎన్ఆర్ అభిమానులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు ఎన్నో వారి జీవితంలో జరుపుకోవాలని, ఆ భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని అభిమానులు కార్యకర్తలు కోరారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి-సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట మే 20 (వార్తప్రభ )**అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎం సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్న వత్సవాయి గ్రామానికి చెందిన మూరుమూరి రవి కృష్ణ కి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సిఫారసు మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో మంజూరైన రూ. 1,09,000/- (లక్ష తొమ్మిది వేలు) విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందని, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, చెక్కును పంపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఈ సహాయం అందించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## "ఆంధ్ర కేసరి" ప్రకాశం పంతులు కి ఘన నివాళి..



**విజయవాడ,మే 20 (వార్తాప్రభ) :** ది బెజవాడ బార్ అసోసియేషన్ లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా ప్రకాశం పంతులు సమాజానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ ప్రధాన కార్యదర్శి కె వి రంగారావు , ట్రెజర్ ముద్దాడ సత్యనారాణ, మరియు గవర్నర్ బాడీ మరియు సిద్దార్ధ లా కాలేజీ పూర్వ విద్యార్ధుల సంఘం ప్రధాన కార్యదర్శి బి వి సత్యనారాయణ , బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు మట్టా జయకర్, సంపర శ్రీనివాసరావు, బుచ్చిరాజు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని ప్రకాశం పంతులు న్యాయవాదిగా ఆయన కనబరిచిన ప్రతిభను కొనియాడారు.

## జులై 9.. అఖిల భారత సమ్మె జయప్రదం కోరుతూ ర్యాలీ ప్రదర్శన




**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** పట్టణంలో సి.ఐ.టి.యు, ఏ.ఐ.టి. యూ.సీ ఆధ్వర్యంలో కొత్త మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ రోజు జరగవలసిన సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు జులై 9 వ తారీకు వాయిదా వేశారు. ఈ సందర్భం గా డిమాండ్స్ ని ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి.రెడ్డి, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్, కార్యదర్శి చింతలూరు సత్యనారాయణలు మాట్లాడుతూ ప్రధానమైన డిమాండ్ నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రైతులకు ఇచ్చిన హామీ, గిట్టుబాటు ధరల మీద చట్టం చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్లతో ర్యాలీ గుడివాడ కొత్త మున్సిపల్ ఆఫీసు నుంచి నెహ్రూ చౌక్ మీదగా రాజ బాపయ్య చౌక్ మీదగా ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పట్టణ కార్యదర్శి సిహెచ్ శివ నాగ మల్లేశ్వర రావు, భవన నిర్మాణ కార్మిక జిల్లా నాయకులు రేపాని కొండ, కొమ్ము సురేష్. ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని, ఆశా వర్కరు ఆదిలక్ష్మి, కృష్ణకుమారి, భవాని మరియు ఆశా వర్కర్స్ అనేకమంది మల్లాయపాలెం పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా - అన్నదానం మిన్న..

● ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైఫ్ పెట్రోన్ సభ్యురాలు దాసరి గ్లోరి ఆనంద్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈరోజు మందపాడు నైట్ షెల్టర్ వృద్ధులకు నూతన వస్త్ర దానం మరియు అన్నదానం నిర్వహించారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వాకర్స్ 204 జిల్లా గవర్నర్ ఎలక్ట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు శ్రీమతి గ్లోరి ఆనంద్ను సత్కరించి సోదరి హైదరాబాద్లో లాయర్ వృత్తిలో ఉండి తల్లిదండ్రులపై మమకారంతో సొంత ఊరు వచ్చి ఈ విధంగా సేవాకార్యక్రమలు నిర్వహించడం సంతోషం అన్నారు. శ్రీమతి గ్లోరి క్లబ్ వేదికగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను అందర్ని సత్కరించి క్లబ్ ద్వారా నిర్వహించే సేవా తత్పారతలో నేను భాగస్వామి నైనందునకు సంతోషమని మున్ముందు క్లబ్కి సహకారి కాగలనన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాస్, లింగం చిట్టిబాబు, మున్నా లూరి రామకృష్ణ, కొమరోలు రామకృష్ణ, కూరాకుల శ్రీవిష్ణు, మరడాని వెంకటేశ్వరరావు, పురుషోత్తం, తేజ తపస్సు, దాసరి దానియేలు రాజు, గుడపాటి విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులారా మా రోడ్డును పట్టించుకోండి..

●చోడు దిక్కుల ప్రాంత వాసుల వినతి



**పెడన,మే 20 (వార్తాప్రభ) :** పట్టణంలోని కాపులు వీధి కొద్దిపాటి వర్షానికి మునిగిపోతుంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ నుంచి చోడు దిక్కులు ప్రాంతానికి వెళ్లే ఈ రోడ్డు ను మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ గారు ఇన్చార్జిగా ఉన్న సమయంలో నిర్మించారు. ఇటీవల ఈ రోడ్డు నిర్మించేందుకు మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. అయితే నిధులు మంజూరు కాకపోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఈ రోడ్డు నిర్మించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ కమిషనర్ గోపాల్ రావులకు వినతి పత్రం కూడా అందించినట్లు స్థానికులు కూనపరెడ్డి వెంకటేశ్వరరావు తెలిపారు. అధికారులు పాలకులు దృష్టి కేంద్రీకరించి ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశాం

● కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు ● ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా సమాచారమివ్వండి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మే 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశామని.. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం లేకుండా.. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది





**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్ట్ నందు గల గుడివాడ -2 సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నందు కిషోరి వికాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం 13వ వార్డు -2 అంగన్వాడి సెంటరు నందు నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం కిఇ సి.డి.పి.ఓ ఏ విజయ ఫ్లోరెన్స్, సూపర్వైజర్ కే. నాగ జ్యోతి, 32వ వార్డు, 34వ వార్డు ఎంఎస్కే సునీత, బి.రేణుక మరియు ఆర్.పి.లు హాజరై అడపిల్లలకు లింగ వివక్షత గురించి వివరించి ప్రతి పోటీలో ఇప్పుడు ఆడపిల్లలు ముందుగా విజయం సాధించడం జరుగుతుంది. అని అలానే ఆడపిల్లలు అన్నీ విషయాలు తమ సత్తా చాటుతున్నారు అని విజయ ఫ్లోరెన్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బి. శ్రీదేవి, సహాయకురాలు సుబ్బలక్ష్మి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్ లోని అన్ని సచివాలయాల్లో.. :** వేసవి శిక్షణా తరగుతులలో భాగంగా గుడివాడ రూరల్ లోని అన్ని సచివాలయాల్లో ఈ రోజు లింగవరం, దొండపాడు సచివాలయాలలో ఆడపిల్లల పట్ల లింగవివక్ష మరియు అసమానతలు సూపర్వైజర్ ఏడీ. నసీరున్నీసా మాట్లాడుతూ ప్రతి బిడ్డ తన పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి అర్హులు కాని వారి జీవితాల్లో మరియు వారి పట్ల శ్రద్ధ వహించే వారి జీవితాల్లో లింగ అసమానతలు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రపంచ వ్యాప్తంగా బాలికలు పుట్టుకతోనే ఎక్కువ మనుగడ రేటు ను కలిగివున్నారు. అబ్బాయిలు ఎక్కువ స్వేచ్ఛను అనుభవిస్తుండగా అమ్మాయిలు స్వేచ్ఛగా తిరగడానికి మరియు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంపై పరిమితులను ఎదురుకుంటున్నారు. బాలురు మరియు బాలికలు ఇద్దరూ తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి సమానంగా చూడాలనీ తెలిపారు. ఇందులో లింగవరం సహాయకురాళ్ళు మరియు దొండపాడు -3 సహాయకురాలు పాల్గొన్నారు.

# మే 20 సమ్మెను వాయిదా వేయడాన్ని నిరసిస్తూ.. గుడివాడలో కార్మికుల ఒక పూట సమ్మె !

● ఆటోనగర్ నుండి 200 మంది బైకులతో ర్యాలీలో పాల్గొన్న కార్మికులు..





**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** మే 20 అఖిలభారత కార్మిక సమ్మెను ఏకపక్షంగా వాయిదా వేయడానికి ఖండించడాన్ని నిరసిస్తూ చేపట్టిన ప్రదర్శన్ని బలపరుస్తూ ది ఇండస్ట్రియల్ వర్కర్స్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ శ్రామిక హక్కుల పోరాట సంఘం అనుబంధం ఆధ్వర్యంలో ఈ రోజు ఆటోనగర్లో ఒక పూట సమ్మెను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రామిక హక్కుల పోరాట సంఘం నాయకులు ఆర్ రఘు ముఖ్య అతిథిగా హాజరైనారు. తొలుత ఆటోనగర్ నుంచి 200 మంది బైకులతో గుడివాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ ఆఫీస్ ముందు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రఘు గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె సరిపోదని నిరవధిక సమ్మెలు కొనసాగించాలని సమ్మెను వాయిదా వేయటం సరైన పద్ధతి కాదనీ ఖండించారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దూస్, ఉపాధ్యక్షులు బొబ్బరపల్లి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి గేదెల త్రినాథ్, కోశాధికారి ఆత్మురి విజయ్ కుమార్, రాజ బోయిన వీర్రాజు, ఎస్.కె మొహిద్దిన్ భాష, రెడ్డి నాగరాజు, వడ్లాని గాంధీ, మహదేవ ఆదినారాయణ, ఎస్కే కాజా మొహిద్దిన్, ఎస్.కె సిరాజుద్దీన్, కల్వకుంట నాగరాజు, రెబ్బ జోజి రాజు, అన్నమనేడి వెంకటరమణ, మదిరి శ్యామ్ కుమార్, జోగా నాగేశ్వరరావు, మేడ పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడులో ప్రధాన సమస్యలపై తీర్మానాలు



**మైలవరం,మే 20 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో మంగళవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు లో నియోజకవర్గం లోని నాలుగు ప్రధాన సమస్యల పరిష్కరమై 4 తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తెదేపా శ్రేణుల ముందు ఉంచారు.

**1.వీటిలో బుడమేరు, పులి వాగు కట్టల పునరుద్ధరణ:** బుడమేరు పరివాహక ప్రాంతంలో గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలలో సంభవించిన భారీ వర్షాల కారణంగా బుడమేరుకు, వాగులు, చెరువులకు భారీగా గండ్లు పడ్డాయని, వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని, ఇందుకు అవసరమైన నిధులు తక్షణమే మంజూరు చేయాలని మినీ మహానాడులో తీర్మానాన్ని ప్రవేశపెట్టగా పలువురు నాయకులు దీన్ని బలపరిచి, ఆమోదించారు.

**2.చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలి:** చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయాలని మరో నిర్మాణాన్ని మినీ మహానాడు ఆమోదించింది. 2017లో ప్రారంభించిన ఈ పథకనికి సంబంధించి రూ.3,038 కోట్ల పనులు పూర్తి కాగా, 2014-19 మధ్య టీడీపీ హయాంలో 65 శాతం పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. దీంతో 4.8 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 21 లక్షల మంది జనాభాకు తాగునీరు ఈ పథకం ద్వారా అందు తుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఈ ప్రాజెక్టు మూలన పెట్టిందని, ప్రస్తుతం పెరిగిన ధరల ప్రకారం చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ అంచనా వ్యయం రూ.9,500 కోట్లు పెరిగిందన్నారు. ఈ పథకాన్ని పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీటి భద్రత కల్పించాలని తీర్మానించారు.

**3.జి.కొండూరు మండలంలో ఇండస్ట్రీ కారిడార్ ఏర్పాటు చేయాలి:** జి.కొండూరు మండలంలోని సున్నంపాడు, మునగపాడు గ్రామాల పరిధిలో గత ప్రభుత్వ హాయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం కోసం సుమారు 250 ఎకరాల భూమిని కొనుగోలు చేయడం జరిగింది. అయితే అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టక పోవడంతో వృధాగా ఉన్న ఆ భూమిలో ఇండస్ట్రీ కారిడార్ అభివృద్ధి చేయాలని మరో తీర్మానాన్ని మినీ మహానాడు ఆమోదించిం చారు.

**4.ఎన్టీటీపిఎస్ బూడిద కాలుష్యం నివారణకై...** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి విడుదలవుతున్న బూడిద కాలుష్యం వల్ల సమీప, పరిసర గ్రామాల ప్రజలు శ్వాసకోస వ్యాధులకు గురై, అనారోగ్యం బారిన పడుతున్నారని, వాయు కాలుష్యంతో పాటు, తాగునీరు, భూగర్భ జలాలు ఆహార పదార్థాలు, కూడా కాలుష్యం బారిన పడుతున్న తరుణంలో కాలుష్య నివారణ, తక్షణ చర్యలు తీసుకునేలా మరో తీర్మానాన్ని కూడా మినీ మహానాడులో ఆమోదించారు.

# ప్రమాదవశాత్తు బావి లో పడి మేకల కాపరి మృతి..



**పెనుగంచిప్రోలు,మే 20 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు తూర్పు బజారు దళిత వాడకు చెందిన నారాపోగు, పృథ్వి (35) మేకలు కాయిటానికి సోమవారం పోలం కి మేకలు తోలుకుని వేలాడు సాయంత్రం నీకి మీ భర్త బాయిలో పడిపోయాడు అన్ని దళిత వాడకు చెందినవారు భార్య నవ్య కీ తెలిపారు.. భాయి వద్దకు వెళ్లి చనిపోయిన భర్త నుచుసి బోరున విలపించింది, జరిగిన విషయం అక్కడే ఉన్న కొంతమంది మేకలు మేత చేత పట్టుకొని భాయి కీ దగ్గర లో పృథ్వి కూచ్చునాడ ని మేకలు ఒక సారిగా మేత కోసం అతని మీదకు రాగ పక్కకు తిరగడం తో భాయి అంచుకు చేరి భాయిలో జారీ పడాడు అన్ని చీకటి పడే సమయంలో అందుబాటులో భాయి లోకి దూకి కాపాడే వారు లేక పోవడం తో చనిపోయాడు అన్ని అక్కడ ఉన్న వారికి ఈత రాక పోవడంతో భాయి లోకి దూకలేక పోయామని తెలిపారు. విషయం పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయగా స్థానిక ఎస్ ఐ అర్జున్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.. ఇతనికి భార్య నవ్య, 7 సంవత్సరాలు ఒక అమ్మాయి, నాలుగు సంవత్సరాలు బాబు వున్నారని పోలీస్ వారు తెలిపారు.

## అన్ని దానాల కన్నా.. అన్నదానం మహాదానం..

● మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ వారీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** ఈ రోజు మానవతా స్వచ్ఛంద సంస్థ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో మానవతా సభ్యుడైన చింతలూరి సత్యనారాయణ (రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయ్) సంఘ సేవకుడు తమ కోడలి గారి యొక్క పుట్టినరోజు బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధమాతల సమక్షంలో జరుపుకొనుట చాలా సంతోషదాయకము. ఈ సందర్భంగా శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అంతేకాకుండా వచ్చిన సభ్యులందరికీ కూడా ఏర్పాటు చేసి ఉండడం జరిగింది. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున వారి కోడలు దుర్గాభవాని గారికి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మానవతా సంస్థ ఉపాధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, సెక్రటరీ నందమూరి పద్మజ, కార్యవర్గ సభ్యులు బి రాధాకృష్ణ, ఘంటసాల రామకృష్ణ, అడ్వైజరీ మెంబర్స్ మెరుగుమాల బ్రహ్మయ్య, చిన్నం గంగాధర్, భవిరిశంకర్, నవీన్, ఆలీ, చింతలూరి సత్యనారాయణ, వారి సతీమణి ఉమాదేవి కుమారుడు శివకృష్ణ కోడలు దుర్గ భవాని మనవరాలు మనవడు నగేష్ లు మరియు సూరిబాబు తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## 50% సబ్సిడీ మీద సమీకృత దాణా పంపిణీ



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ గుడివాడ నియోజకవర్గం బొమ్ములూరు గ్రామంలో పాడి రైతులకు కూటమి ప్రభుత్వం చెప్పినట్టుగా సగం ధరకే పశువులకి దాణా అందించడం జరిగింది. ఈ ప్రభుత్వం ఇచ్చే దాణా పశువులకు పౌష్టికమైన ఆహారం పశువుల నుంచి వెన్న శాతం కూడ ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే భారత్ పశు దన్ యాప్ లో రైతు పేరు నమోదై ఉండాలి. పశువులకు టీకాలు వేసి ఉండాలని, కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు మాత్రమే ఇది వర్తిస్తుందని వెటర్నరీ డాక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎక్స్ పి సి చైర్మన్ గుత్త శివరామకృష్ణ (చంటి), వెటర్నరీ డాక్టర్ హనుమంతరావు లు పాల్గొని రైతులకు దాణ అందజేసారు.

## వార్డు ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న మజ్జాడ..



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదర్శంగా వార్డు ప్రజల కష్ట సుఖాలే ఆలంబనగా నిత్యం అందుబాటులో ఉంటూ వారి అభిమానాన్ని చూరగొంటున్నారు మన కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు గారు.. రాత్రి నుండి ఉదయం 8 గంటల వరకు కురిసిన వర్షం కారణంచేత 30 వ వార్డు ధనియాల పేట లో కచ్చా డ్రైనేజీ లేకపోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లల్లోకి ప్రవేశించినది. ఈ క్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గారి ఆదేశాల మేరకు శానిటరీ వర్కర్స్ చేత కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు దగ్గర ఉండి అవకాశం ఉన్నంత మేరకు వర్షపు నీటిని చంద్రయ్య కాలువ డ్రైనేజీలోకి మళ్లించడం జరిగినది. ముఖ్యంగా కచ్చా డ్రైనేజీలు తీయడానికి బాప్ కట్ కావాలని మున్సిపల్ కమీషనర్ మనోహర్ని సంప్రదించగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మజ్జాడ నాగరాజు మాట్లాడుతూ ప్రజాసేవే తనకు ప్రధమ కర్తవ్యమని, వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మున్సిపల్ కమీషనర్ మనోహర్ లు పట్టణాభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఈ క్రమంలో వార్డు అభివృద్ధి తన వంతు కృషీ చేస్తానని స్పష్టం చేశారు.

## హనుమాన్ జంక్షన్లో జూఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,మే 20 (వార్తాప్రభ) :** జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా తల్లి తండ్రి తారక్ ట్రస్ట్ మరియు ఎన్టీఆర్ సేవా సమితి తరపున మంగళవారం మధ్యాహ్నం తాళ్లమూడి కనకదుర్గమ్మ వారి దేవాలయం నందు మరియు హనుమాన్ జంక్షన్ బస్టాండ్లో యాచకులకు, సిబ్బందికి భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ప్రశాంత్ కుమార్,యశ్వంత్ పామర్తి , నెర్సు సాయి కృష్ణ, ఏనుగు శివరామకృష్ణ, మెరుగుమాల సన్నీ, లావేటి వెంకీ, వేమూరి పూజిత్, జాస్తి ఈలు, అక్కప్రోలు గణేష్ కలపాల అభిరామ్, బెజవాడ నిఖిల్,అఖిల్ సాయి మణికంత తదితరులు పాల్గొన్నారు, అనంతరం శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో ఎన్టీఆర్ పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సమాజంలో పీఎంపీ,ఆర్.ఎం.పి.ల సేవ అవసరం ఉంది

● వారి ఆవశ్యకతపై అసెంబ్లీలో ప్రస్తావిస్తాం ● బిహెచ్ఎంపిఏ నేతలకు ఏం. ఎల్. ఏ.ల హామీ.





**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్ ఆదేశానుసారం మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ లను వారి వారి స్వగృహాలలో కలిసి తమ వాణిని శాసనసభలో వినిపించాలని కోరుతూ గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు సారథ్యంలో బిహెచ్ఎంపిఏ ఏపీ నాయకులు వినతి పత్రాలు ఇచ్చారు. ప్రజలకు తమ అవసరాన్ని గుర్తించి అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. సావధానంగా సమస్యలు విన్న ముగ్గురు ఎమ్మెల్యేలు ఆర్ఎంపీ, పి.ఎం.పి అనబడే గ్రామీణ వైద్యుల అవసరం ఎంతైనా ఉందని అది తమ కెరుకని తప్పక సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఏ ఏపీ (బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఏపీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు నందూరి ఉమాశంకర్ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గుడే నాగ చంద్రశేఖర్ (నాని) గుడివాడ ఏరియా అధ్యక్షులు పంగ ఎర్రన్నాయుడు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కైకలూరు అధ్యక్షులు గెద్దాడ సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆధిపత్యపోరును విడనాడండి

- పార్టీకి నష్టం చేకూర్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించను
- రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలకు పునాదివేసిందే ఎన్టీ రామారావు
- నేను యధార్ధ వాదిని.పార్టీ పునఃనిర్మాణం కోసం సమిష్టి తో పనిచేద్దాం
- జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు
- తెలుగుదేశం పార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలే
- మినీ మహానాడు సభలో ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు





**మైలవరం,మే 20 (వార్తాప్రభ) :** గ్రామాల్లో నాయకులు ఆధిపత్యపోరును విడనాడాలని,తనకు ఎలాంటి గ్రూపులు, వర్గాలు లేవనీ,పార్టీకి నష్టం చేకూర్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించనని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు.మైలవరం నియోజకవర్గం కేంద్రంలోని ఎస్ వి ఎస్ కళ్యాణమంటపంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు టీడీపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ఉదయం ప్రారంభించారు.మైలవరం ప్రధాన కూడలిలో ముందుగా ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మినీ మహానాడు సభా ప్రాంగణానికి చేరుకొని ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మినీ మహానాడు కార్యక్రమా న్ని ప్రారంభించారు.సభ ప్రారంభానికి ముందుగా పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో మృతిచెందిన వారికి, యుద్ధంలో అమరులైన సైనిక వీరుల సేవలు స్మృతిస్తూ కొంత సమయం మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతి ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణకు, పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే ధృఢ సంకల్పంతో టీడీపీని స్థాపించారనీ,టీడీపీ వ్యవస్థాపక సభ్యుల్లో తన తండ్రి మాజీ హెూంమంత్రి వసంత నాగేశ్వరరావు కూడా ఒకరని తెలిపారు.సంక్షేమ పథకాల అమలకు పునాది వేసిందే ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పార్టీ పటిష్టం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు.తాను యధార్ధ వాదిననీ,పార్టీ పునఃనిర్మాణం కోసం సమిష్టి తో పనిచేద్దామని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పార్టీ అధికారంలోకి రాకముందు గ్రామాలలో కలిసికట్టుగా పార్టీ గెలుపు కోసం పనిచేసిన నాయకులు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గాలుగా ఏర్పడటం సరికాదన్నారు.అధికారాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగపడాలి తప్ప సొంత ప్రయోజనాల కోసం వాడుకోవద్దని వెల్లడించారు.2024 ఎన్నికల్లో 164 సీట్లతో 93 శాతం స్ట్రయిక్ రేట్ తో పార్టీ ఘన విజయం సాధించిందన్నారు.ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు గారు ఆలోచిస్తుంటే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకోవాలా అనే ఆలోచనతోనే పరిపాలన కొనసాగించాడన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన మద్యం కుంభకోణమే ఇందుకు ప్రధాన నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఇసుక, మద్యం పాలసీ దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. జె బ్రాండ్ మద్యంతో నాసిరకం మద్యాన్ని అంటగట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. సిట్ విచారణలో మద్యం కుంభకోణం వాస్తవాలు వెలుగుచూస్తున్నాయని ఇది రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలిసిన నగ్నసత్యం అన్నారు. దీనికి కూడా జగన్మోహన్ రెడ్డి రాజకీయ రంగు పులుము తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలేనని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమాని కి టీడీపీ పెద్దపీట వేస్తుందని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో సహించదన్నారు.2029 లో కూడా పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కృషి చేయాలన్నారు.త్వరలో నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్నారు.మహిళలకు కూడా 33 శాతం రిజర్వేషన్లు సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేస్తారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.ఇదే జైత్రయాత్రను స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కొనసాగిద్దామన్నారు.గత ఏడాది బుడమేరుకు సంభవించిన ఆకస్మిక వరదల వల్ల మైలవరం నియోజకవర్గంలోని బుడమేరు, కోతుల వాగు, పులి వాగు చెరువులకు చాలా చోట్ల గండ్లు పడ్డాయన్నారు.దీనికి సంబంధించి మరమ్మతులకు రూ.43 కోట్ల అంచనాలతో నిధులు మంజూరు చేయాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు కి, జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు స్వయంగా అందజేశానని తెలియజేశారు. ఏపీ అసెంబ్లీలో కూడా ఈ సమస్యపై ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి సంబంధించి అత్యవసర ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వర్షాలు కూడా కురుస్తున్న దృష్ట్యా రానున్న అతి కొద్ది రోజుల్లోనే గండ్లు పూడ్చివేతకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విధంగా 130 కోట్ల రూపాయలతో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి కూడా వెంటనే మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.ఏపి ఏకైక రాజధాని అమరావతి అని మరోసారి నిరూపించిన నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో యోగాంధ్రను విజయవంతం చేయాలి

● యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి ● అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 20 (వార్తాప్రభ):** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనుందని.. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. యోగాంధ్రపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యోగా ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా సంబంధిత కార్యక్రమాలను నిర్వహించాలని, ఉద్యోగులు, సిబ్బంది కూడా కొంత సమయం పాటు యోగా సాధన చేయాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం.. ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యోగాంధ్రను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలి కాన్ఫరెన్స్ లో విజయవాడ నగరపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మసుల బీచ్ ఫెస్టివల్ లో పర్యాటక రంగానికి ప్రాచుర్యం కల్పించాలి


● మంగినపూడి బీచ్‌లో రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి కొల్లు రవీంద్రను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ● మంగినపూడి మసుల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై వెలగపూడి సెక్రటేరియట్ లో మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ మధ్య చర్చ

● బందరు చరిత్ర తిరగ రాసేలా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని నిర్ణయం పర్యాటకుల వినోదం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్న ఇరువురు మంత్రులు



**అమరావతి,మే 20 (వార్తాప్రభ) :** బందరు చరిత్ర తిరగ రాసేలా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ నిర్ణయించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ 2వ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ పేషీలో ఈ మేరకు ఇరువురు మంత్రులు భేటీ అయ్యారు. జూన్ 6-8 తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి మసూల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై చర్చించారు. మంగినపూడి బీచ్ అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా లక్షలాది సంఖ్యలో తరలివచ్చే సందర్శకులకు తెలిసేలా రాష్ట్ర పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పించాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఇసుక తిన్నెలపై ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉత్సవాల్లో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలు మొదలుకొని సాంస్కృతిక, కళా వైభవాన్ని స్ఫురించేలా, పర్యాటక ప్రాంతాల గొప్పతనం తెలిసేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. మసుల బీచ్ ఫెస్టివల్ కు తరలివచ్చే లక్షలాది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాల రేఖా చిత్రపటాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్ ఉత్సవాల్లో ఏర్పాటు చేసే బందోబస్తు, ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, క్రీడల నిర్వహణ, పారిశుద్ధ్యం, జనసమూహ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై తనదైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా మసుల ఫెస్టివల్ కు సంబంధించిన ప్రోమో వీడియోలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ ఉత్సవాల్లో భాగంగా పర్యాటకుల వినోదం కోసం జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయాకింగ్ జల క్రీడలు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, నీటిలో గ్లైడింగ్, స్కూబా డైవింగ్, స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ సినీ కళకారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి కందుల దుర్గేష్ సూచించనట్లుగా పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పాల్గొన్నారు...

# గండ్లు పూడ్చివేత పనులకు రూ.48.15 కోట్లు మంజూరు-ఎమ్మెల్యే కృష్ణప్రసాదు




**మైలవరం,మే 20 (వార్తాప్రభ) :** బుడమేరు, వాగుల గండ్లు పూడ్చివేత, మరమ్మత్తు పనులకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.48.15 కోట్లు మంజూరుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపిందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరం పట్టణంలో మంగళవారం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ నిధులు మంజూరుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపిందన విషయం ప్రభుత్వ ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందినట్లు వెల్లడించారు.అతి త్వరలోనే వీటి మరమ్మతుల పనులను చేపట్టనున్నట్లు వెల్లడించారు.మైలవరం నియోజకవర్గం వ్యాప్తంగా బుడమేరు, కోతుల వాగు, పులివాగు, చెరువులకు చాలా చోట్ల గండ్లు పడ్డాయని, దీనికి సంబంధించి 126 పనులకు గానూ రూ.48.15కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.తాజాగా క్యాబినెట్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావటంతో అతి త్వరలోనే పనులు ప్రారంభించి, సాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నిమ్మల రామానాయుడు కి, ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రానున్న కొన్ని రోజుల్లోనే కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక కూడా ఉంటుందన్నారు.మినీ మహానాడు రోజున ఈ రెండు శుభవార్తలు వినటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 22న ఎన్టీఆర్ జిల్లా స్థాయి మహానాడు కూడా మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సి.ఏ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరై జిల్లా మహానాడును విజయవంతం చేయా లని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు పిలుపునిచ్చారు.

**కావాలని ఎవరైనా సరే నన్ను ఇబ్బంది పెడితే నా రియాక్షన్ వేరుగా ఉంటుంది:ఎమ్మెల్యే వసంత**

తాను ను గౌరవం ఇచ్చి, తిరిగి గౌరవం పొందుతానని,ఎవరైనా సరే నా పట్ల అనుచితంగా ప్రవర్తించి కావాలని ఇబ్బంది పెడితే నా రియాక్షన్ కూడా అంతకు వందరెట్లు ఎక్కువగా ఉంటుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు హెచ్చరించారు.కేవలం ఎన్నికలప్పుడే రాజకీయాల నీ, మిగతా సమయంలో ప్రజాసేవ, అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమన్నారు.తాను సత్యాన్ని, ధర్మాన్ని నమ్ముతానని లోపల ఒకటి, బయట ఒకటి చెప్పటం తన నైజం కాదన్నారు.ప్రజలకు చేయగలిగినంత మంచి పనులు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు.

# దేశ రక్షణకు అంకితమైన సైనిక సంక్షేమంలో భాస్వాములు కండి..

● సైనిక సంక్షేమ నిధికి సహాయం సామాజిక భాధ్యత.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ,మే 20 (వార్తాప్రభ) :** దేశం కోసం ఆహర్నిసలు సేవలు అందిస్తూ విధి నిర్వహణలో అటుపోట్లను ఎదుర్కొంటున్న సైనికుల సంక్షేమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించడం సామాజిక భాధ్యతగా భావించి విరాళం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. సైనిక సంక్షేమ నిధికి విరాళంగా కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు అందించిన లక్ష రూపాయల చెక్కును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆయన ఛాంబర్‌నందు జిల్లా సైనిక సంక్షేమ అధికారి లెఫ్టనెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆహర్నిశలు పోరాడి అమర వీరుల్కైన సైనిక కుటుంబాలను ఆదుకో వాల్సిన భాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు సామాజిక భాధ్యతగా లక్ష రూపాయల విరాళాన్ని సైనిక సంక్షేమ నిధికి విరాళంగా అందిం చడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. దేశ రక్షణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధ్కెర్యసహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఇటీవల పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా మన సైనికులు పోరాడిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నేడు మనం స్వేచ్ఛంగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం భారత సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణకి పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులకు, వితంతువు అయిన భార్యకు అనాదుల్కైన పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి విరాళాలు అందించడం ద్వారా కొంత మేరకు లోటు తీర్చగలిగే అవకాశం ఉంటుందన్నారు. సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికార సర్జన్ లెఫ్టనెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణ, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె.వి. మారుతిరావు, జిల్లా క్లస్టర్ హెడ్ టి. రామకృష్ణలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో వాహనదారులకు ఉండవలసిన సదుపాయాలు.. లేని యెడల ప్రభుత్వం విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి..



**పెనుగంచిప్రోలు,మే 20 (వార్తాప్రభ) :** పెట్రోల్ బంకులు, సీఎన్జీ బంకుల్లో టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలి. తాగు నీరు సౌకర్యం కల్పించాల్సిందే. అలాగే టైర్లకు గాలి వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి. ఈ సదుపాయాలు కల్పించకపోతే మొదటి మూడుసార్లకు జరిమానా విధిస్తారు. ముఖ్యంగా తొలిసారి ఉల్లంఘిస్తే రూ.10,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రెండో సారి అతిక్రమిస్తే రూ.25,000 ఫైన్ వేస్తారు. ఇక మూడో సారి కూడా అలాగే చేస్తే.. రూ.50 వేల జరిమానా విధిస్తారు. అలాగే 45 రోజుల పాటు అమ్మకాలు నిలిపివేస్తారు. పెట్రోల్ పంపుల్లో ఏవేవీ ఉచితమంటే..? 1. పెట్రోల్ పంపుల్లో వాహనాల టైర్లలో గాలిని ఉచితంగా నింపుకోవచ్చు. దీని కోసం ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. డబ్బు అడిగితే వారిపై కేసు పెట్టవచ్చు. 2. పెట్రోల్ బంకుల వద్ద ఉచితంగా తాగు నీరు అందుబాటులో ఉంచాలి. ప్రతి ఒక్కరూ నీరు తాగేలా సౌకర్యం కల్పించాలి. 3. పెట్రోల్ బంకుల్లో టాయిలెట్లు సౌకర్య తప్పనిసరి. ఎవరైనా, ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు. టాయిలెట్ వాడుకునేందుకు నిరాకరించే హక్కు యజమానికి కూడా లేదు. 4. అత్యవసర సమయాల్లో పెట్రోల్ బంకుల్లోని టెలిఫోన్ ద్వారా ఎవరికైనా ఉచితంగా కాల్ చేయవచ్చు. దీనికి ఎటువంటి డబ్బులు వసూలు చేసే వీలు లేదు. 5. పెట్రోల్ బంకుల్లో ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలి. ముఖ్యమైన మందులు, బ్యాండేజీలు ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో వాడుకునే సౌకర్యం కల్పించాలి. కానీ ప్రభుత్వ నిబంధన లు పాటించకుండా బంకులు నడిపే వారి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188